సూర్య www.suryaa.com
18వ వసంతంలోకి ...


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 27 జూన్ 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 246
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం విదియ మ. 1.22, పునర్వసు ఉ.9.44 వర్జ్యం సా.5.38 నుంచి 7.13 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.03 నుంచి 8.56 వరకు తిరిగి మ.12.24 నుండి 1.16 వరకు

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం



- మాదక ద్రవ్యాలు విక్రయిస్తే ఆస్తుల జప్తు
- ప్రజా పోలీసింగ్‌తో గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీ
- ప్రపంచ స్థాయి ప్రమాణాలతో డీ-అడిక్షన్ సెంటర్లు
- సెలబ్రిటీలు, ఇన్ ఫ్లూయెన్సర్లు డ్రగ్స్‌కు వ్యతిరేక ప్రచారం చేయాలి
- గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా గుంటూరులో 'డ్రగ్స్ వద్దు బ్రో' వాకథాన్
- వాకథాన్, సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- డ్రగ్స్, గంజాయిలపై ఫిర్యాదులకు వాట్సప్, టోల్ ఫ్రీ నెంబర్లను ఆవిష్కరించిన సీఎం
- వాట్సప్ నెంబరు 8977781972, టోల్ ఫ్రీ నెంబరు 1972






వివరాలు లోపలి పేజీల్లో



- డ్రగ్స్‌ని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు ఒక సోల్జర్‌లా మారుదాం
- సీఎం రేవంత్ రెడ్డి
- డ్రగ్స్ నివారణకు మా వంతు పనిచేస్తాం
- గ్లోబల్ స్టార్ రామ్ చరణ్
- డ్రగ్స్ నివారణలో ముఖ్యమంత్రికి అండగా ఉంటాం
- ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు

తొమ్మిది నెలల క్రితం ముఖ్యమంత్రిగా ప్రయాణం చేస్తున్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అలా నిర్మూలించాలంటే అందరం కంకణం కట్టుకోవాలి. సీఎం రేవంత్ రెడ్డి, రామ్ చరణ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. 'డ్రగ్స్ నివారణ పోరాటంలో ఐక్యంగా నిలబడదాం. డ్రగ్స్‌ని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు ఒక సోల్జర్ లా మారుదాం' అన్నారు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్లోని శిల్పకళావేదికలో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ స్పెషల్ గెస్ట్‌గా హాజరయ్యారు.

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

# సకాలంలో ప్రాజెక్ట్‌ల పూర్తి



- గనులు, రైల్వేలు, జల వనరులపై ప్రధాని సమీక్ష
- మారుమూల, ఆకాంక్షాత్మక జిల్లాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం
- ఐసిటి-ఆధారిత, బహుళ-మోడల్ వేదిక
- 48వ ప్రగతి సమావేశానికి ప్రధానమంత్రి అధ్యక్షత
- పలు అంశాలపై అధికార గణానికి సూచనలు, కీలక ఆదేశాలు

గనులు, రైల్వేలు మరియు జల వనరులలోని కీలక ప్రాజెక్టులను ప్రధానమంత్రి సమీక్షిస్తున్నారుబీ నిర్ణీత సమయంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు ఆరోగ్య సమానత్వంపై దృష్టి: మారుమూల మరియు ఆకాంక్షాత్మక జిల్లాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలని రాష్ట్రాలను కోరుతున్న ప్రధాని రక్షణ స్వావలంబన యొక్క వ్యూహాత్మక పాత్రను ప్రధానమంత్రి హైలైట్ చేస్తున్నారుబీ దేశవ్యాప్తంగా ఉత్తమ పద్ధతులను అవలంబించడాన్ని ప్రోత్సహిస్తున్నారు.

వివరాలు లోపలి పేజీల్లో


## అఖండ గోదావరి ప్రాజెక్టుకు
# శంఖుస్థాపన



వివరాలు-2లో

- పాల్గొన్న కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్
- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపి పురందరేశ్వరి
- పుష్కర్ ఘాట్ వద్ద రూ.94.44 కోట్ల అంచనాలతో పనులు
- పర్యాటక ఆకర్షణగా రాజమండ్రి హేవలాక్ వంతెన

## అంతా ఇంతే!




ప్రధాని అవుతానని మీరిలా మారువేషాల్లో తిరగడం ఏమీ బాగోలేదండీ!

## 42% రిజర్వేషన్లు
# అమలు చేయాల్సిందే

- స్థానిక ఎన్నికలపై హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నాం
- రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ తీర్పు ప్రకారం, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వివరాలు-3లో

## చెవిరెడ్డి, వెంకటేశ్ కస్టడీ
# పిటిషన్లపై తీర్పు రిజర్వ్

2లో

- నిందితులను ఐదు రోజులపాటు కస్టడీకి ఇవ్వాలన్న సిట్
- 30న ఉత్తర్వులు జారీ చేస్తామన్న విజయవాడ ఏసీబీ కోర్టు

## తెలంగాణ ఉద్యోగులు, పెన్షనర్లకు
# ప్రభుత్వం తీపి కబురు

- పెండింగ్‌లో ఉన్న 180.38 కోట్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఒకేసారి క్లియర్
- 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట
- గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేసిన డిప్యూటీ సీఎం
- ఉద్యోగులు, ప్రభుత్వం ఒక ఆదర్శ కుటుంబం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

వివరాలు-3లో



## దేశంలో జల రవాణాకు ల్యాండ్ మార్క్‌గా
# ఏపీని తీర్చిదిద్దుతాం




వివరాలు-2లో

- రోడ్డు, రైల్ రవాణా కంటే 9 రెట్లు జల రవాణాకు తక్కువ ఖర్చు
- 2026 ఏప్రిల్ నాటికి రామాయపట్నం పోర్టు పూర్తి చేస్తాం
- స్వర్ణాంధ్ర-2047లో ఇన్ లాండ్ వాటర్ వేస్ కీలక భూమిక పోషించనుంది
- పోర్టుల అనుసంధానంతో మారనున్న ఏపీ ముఖచిత్రం
- భోగాపురం ఎయిర్ పోర్ట్ ఏడాదిలోపు పూర్తి చేస్తాం
- మారుమూల పల్లెలకు సైతం ఫైబర్ నెట్ అందుబాటులోకి తీసుకువస్తాం
- మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి



# ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉంది

● రోజురోజుకూ పెరిగిపోతున్నడ్రగ్స్ వ్యసనం
● ఇది యువతను భయంకరంగా పీడిస్తోంది : మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలను ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూల్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి, అని సీతక్క అన్నారు. డ్రగ్స్ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు.డ్రగ్స్కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు సమాజానికే ప్రమాదం అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి, అని అన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

# డ్రగ్స్ నివారణ పోరాటంలో ఐక్యంగా నిలబడదాం

● డ్రగ్స్ని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు ఒక సోల్జర్లా మారుదాం ● సీఎం రేవంత్ రెడ్డి
● డ్రగ్స్ నివారణకు తమ వంతు పనిచేస్తాం ● గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ● డ్రగ్స్ నివారణలో ముఖ్యమంత్రి కి అండగా ఉంటాం
● ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 'డ్రగ్స్ నివారణ పోరాటంలో ఐక్యంగా నిలబడదాం. డ్రగ్స్ ని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు ఒక సోల్జర్ లా మారుదాం' అన్నారు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్లోని శిల్పకళావేదికలో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ స్పెషల్ గెస్ట్ గా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రామ్ చరణ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మై బ్రదర్ విజయ్ దేవరకొండ కి, దిల్ రాజ్ మిగతా పెద్దలందరికీ థాంక్యూ సో మచ్. ఇక్కడికి వచ్చిన మా ఫ్రెండ్స్ కి హాయ్. నేను స్కూల్లో ఉన్నప్పుడు ఇలాంటి అవేర్నెస్ ప్రోగ్రమ్స్ వెళ్లేవాడిని. ఇక్కడ మీ అందరిని చూస్తుంటే ఆ రోజులు గుర్తుకొస్తున్నాయి. ఇంత చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి, తెలంగాణ పోలీసు శాఖకు ధన్యవాదాలు. ఇలాంటి అవేర్నెస్ కచ్చితంగా కావాలి. కొన్ని సంవత్సరాల క్రితం కొన్ని స్కూల్స్ బయట గోలి సోడాలు చాక్లెట్లు దొరికే చోట డ్రగ్స్ అమ్ముతున్నారని వార్తలు చూసి చాలా షాక్ అయ్యాను.

దాదాపు 50 సంవత్సరాల నిరంతర శ్రమ కఠోర దీక్షతో వాళ్లు రాణించగలిగారు. ఎన్ని కష్టాలు వచ్చినా కృంగిపోలేదు మాదకద్రవ్యాలు వైపు చూడలేదు. వ్యసనాల వైపు బానిసలు కాలేదు. ఎన్ని కష్టాలను వచ్చినా ఎదుర్కొనే ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారు. రామ్ చరణ్ నాకు స్కూల్ కి వెళ్ళినప్పుడు నుంచి తెలుసు నా కళ్ళముందే స్కూల్ కి వెళ్లే కుర్రాడు రియల్ స్టార్ లాగా ఫిల్మ్ ఇండస్ట్రీలో రాణించి ఈరోజు ఆస్కార్ అవార్డుని సాధించి దేశానికి ఒక గౌరవం తెచ్చి పెట్టాడు. ఇది మామూలు గౌరవం కాదు. చిరంజీవి పేరు ఉంటే మన ఇళ్లల్లో ఫంక్షన్ కి పిలుస్తాను. కానీ ఆస్కార్ అవార్డు ఇవ్వలేము. కష్టపడ్డాడు కాబట్టి అవార్డు వచ్చింది. దానికి కారణం దీక్ష పట్టుదలతో ఆ రంగంలో రాణించడం. అందుకే మీ అందరికీ చెప్తున్నాను సినిమాలో వాళ్ళు పోషించే పాత్రలు కాదు రియల్ లైఫ్ లో వారిని ఆదర్శంగా తీసుకోండి. డ్రగ్స్ నిర్మూలనకు అందరూ సామాజిక బాధ్యత తీసుకొని సమాజంలో హీరోలుగా నిలబడండి.'అన్నారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ ఒకసారి వైజాగ్ లో షూటింగ్ చేస్తున్నప్పుడు యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్ కోసం ఒక బైట్ అడిగితే ఇచ్చాను. అప్పుడు నాకు అంత సీరియస్ గా ఈ సమస్య గురించి అవేర్నెస్ లేదు. కానీ కొంతకాలం తర్వాత ఒక పోలీస్ ఆఫీసర్ ఇది ఎంత పెద్ద సమస్యో చెప్పిన తర్వాత తప్పకుండా ఈ విషయంలో అవేర్నెస్ కల్పించాలనిపించింది. ఎవరు కూడా ఇలాంటి సిచువేషన్ ఫేస్ చేయకూడదు. ఇది మన బాధ్యతలాగా అనిపించింది. మనకి మన హెల్త్ ముఖ్యం. హెల్త్ లేకపోతే ఏమీ చేయలేం. యువతని పాడు చేస్తే ఒక దేశాన్ని పాడు చేసినట్టే. ఒక్కసారి దానికి అలవాటు పడితే ఇంకా జీవితంలో మరో లక్ష్యం అంటూ ఉండదు. మన దేశం మనం నెంబర్ వన్ లో ఉండాలంటే డ్రగ్స్ ని రానివ్వకూడదు.

డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తుంది. జీవితంలో ఆనందం కావాలంటే వ్యాయామం చేయండి. డబ్బులు సంపాదించండి. అప్పుడు సమాజం గౌరవిస్తుంది. మన పేరెంట్స్ గర్వపడతారు. అందరికీ థాంక్యూ'అన్నారు. టీఎఫ్డీసీ చైర్మన్, నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్లమెంట్ సభ్యులు విశ్వేశ్వర్ రెడ్డికి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గారికి. విజయ్ దేవరకొండ కి పెద్దలందరికీ నమస్కారం. తొమ్మిది నెలల క్రితం ముఖ్యమంత్రితో ప్రయాణం చేస్తున్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేయాలని ఆయన చెప్పారు. అలా నిర్మూలించాలంటే అందరం కంకణం కట్టుకోవాలని ఆయన చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా నా వంతు ఒక ప్రతిజ్ఞ చేస్తున్నాను. నేను గాని నా కుటుంబ సభ్యులు గానీ నాకు తెలిసిన వాళ్ళు కానీ ఎవరు కూడా డ్రగ్స్ తీసుకోకుండా నేను చేయగలుగుతాను. నాలాగే మీరందరూ కూడా ప్రతిజ్ఞ తీసుకుంటే మన తెలంగాణ రాష్ట్రం మొత్తం డ్రగ్స్ లేకుండా చేయగలుగుతాం. ఇలాంటి అవేర్నెస్ మనందరికీ అవసరం. ఈమధ్య మలయాళం ఫిలిం ఇండస్ట్రీలో ఒక నిర్ణయం తీసుకున్నారు. డ్రగ్స్ తీసుకుని ఎవరైనా పట్టుబడితే ఆ ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తామని నిర్ణయించారు. దీనిపై మాట్లాడి తెలుగు ఇండస్ట్రీలో కూడా అది పాటించేలాగా చేస్తాం. అందరం ప్రతిజ్ఞ తీసుకుంటే మన రాష్ట్రాన్ని డ్రగ్స్ లేని రాష్ట్రంగా చేయగలుగుతాం. థాంక్యూ' అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పలువురు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## టిపిసిసి పదవుల్లో యువతకు ప్రాధాన్యం

● బీసీలకు సైతం అత్యధిక పదవులు కల్పించాం ● కార్యవర్గంలో నియమితులైన వారు కష్టపడి పని చేయాలి ● స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే జయకేతనం ● టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ● టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా మాడు సత్య గౌడ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల టీపీసీసీ కార్యవర్గం నియమించిన పలువురికి టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రాలను అందజేశారు. టి పి సి సి ప్రధాన కార్యదర్శిగా మాడు సత్యం గౌడ్ కు నియామక పత్రాన్ని టిపిసిసి చీఫ్ అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయాలన్న ఉద్దేశంతో యువతకు ఇటీవల నియమించిన ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పదవుల్లో అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి పదవులు పొందిన వారు పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో 90% స్థానాలను గెలుపొంది విజయకేతనం ఎగర వేస్తుందన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మాడు సత్యం గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి టిపిసిసి ప్రధాన కార్యదర్శి పదవి కేటాయించినందుకు ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ప్రతిష్టకు తన వంతు బాధ్యతగా కృషి చేసి బలోపేతాను కృషి చేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తీపి కబురు

● పెండింగ్లో ఉన్న 180.38 కోట్ల మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు ఒకేసారి క్లియర్ ● 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట ● గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేసిన డిప్యూటీ సీఎం ● మొన్న 2డి ఏలు పెంపు, నేడు మెడికల్ రియంబర్స్మెంట్ చక చకా పరిష్కారం అవుతున్న ఉద్యోగుల సమస్యలు ● ఉద్యోగులు, ప్రభుత్వం ఒక ఆదర్శ కుటుంబం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన మెడికల్ రియంబర్స్మెంట్ పెండింగ్ బిల్లుల మొత్తం 180.38 కోట్లు నిధులను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒకేసారి విడుదల చేశారు. తొమ్మిది రోజుల వ్యవధిలోనే తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి రికార్డు సృష్టించిన ప్రజా ప్రభుత్వం,

విపక్షాల అంచనాలను తలకిందులు చేస్తూ మరుసటి రోజే ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు180.38 కోట్లు క్లియర్ చేయడం గమనార్హం. ఈనెల 13న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డి ఏ లు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, తాజాగా మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను క్లియర్ చేసింది, మరోవైపు ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల సంక్షేమ మంత్రుల సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 15 రోజుల వ్యవధిలోనే పరిష్కరించడం విశేషం. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు, లెక్కకు మించిన సంక్షేమ పథకాలు మరోవైపు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులకు ప్రాధాన్యత ఇస్తూ డిప్యూటీ సీఎం వాటిని క్లియర్ చేశారు. గత ప్రభుత్వం కాలం లో 04- 03- 2023 నుంచి 20-06-2025 వరకు పెండింగ్లో ఉన్న బిల్లులను ఒకేసారి క్లియర్ చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట కలిగింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు గత 27 నెలలుగా మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. ఎంప్లాయిస్ వెల్ఫేర్ క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ గా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వెళ్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రభుత్వం ఒక ఆదర్శ కుటుంబంగా భావించి వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలను పెంచుతూ ఈనెల 13న ప్రభుత్వం జీవో విడుదల చేసింది. డి ఎ పెంపుతో రాష్ట్రంలోని 3.50 లక్షల మంది రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, మూడు లక్షల మంది పెన్షనర్లకు ఆర్థిక ప్రయోజనం చేకూరింది. ఒక డీఏకు ప్రతినెలా ప్రభుత్వ ఖజానాపై 2,400 కోట్ల ఆర్థిక భారం పడుతుంది. ఆర్థిక భారం అయినప్పటికీ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన ధ్యేయం భావించే ప్రజా ప్రభుత్వం డిఏల పెంపు ఉత్తర్వులను విడుదల చేసింది. వీటితోపాటు మహిళా శిశు సంక్షేమ శాఖలో, ప్రణాళికా శాఖలో క్యాడర్ స్ట్రెంత్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు ప్రక్రియ తుది దశకు చేరుకుంది. జనాభాను అనుసరించి గ్రామపంచాయతీలను నాలుగు గ్రేడ్ లుగా విభజిస్తున్నారు. వీటితో పాటు ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన హెల్త్ ఇన్సూరెన్స్ పథకం పూర్తిస్థాయిలో సిద్ధమవుతుంది.

సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు


| వ. సంఖ్య | రుణగ్రహీత(ల) పేరు (ఎ) | తాకట్టు ఆస్తి వివరాలు (బి) | ఎన్పిఏ తేదీ (సి) | బకాయివున్న మొత్తం (రూ.) (డి) |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం. **HHLKUR00549644 / HHEKUR00550971** 1. షేక్ షరూఖ్ 2. షేక్ సానియా జాస్మిన్ | డోర్ నం. 77/1361-సి-2-2-ఇ, అసెస్మెంట్ నం. 1016102918, రెవిన్యూ వార్డు 77 ప్లాట్ నం. 24, సర్వే నం. 230/1ఎ, 525/1ఎ, భగవాన్ నగర్, కల్లూరు గ్రామపాలెమ్, కర్నూలు- 518002, ఆంధ్రప్రదేశ్. | 06.05.2025 | రూ. **19,68,685.71/-** (పందొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల ఎనభై అయిదు రూపాయలు మరియు డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) (లోన్ సదుపాయం నం. **1**పై) మరియు రూ. **16,20,658.76/-** (పదహారు లక్షల ఇరవై వేల ఆరు వందల యాభై ఎనిమిది రూపాయలు మరియు డెబ్బై ఆరు పైసలు మాత్రమే) (లోన్ సదుపాయం నం. **2**పై), చెల్లించవలసిన మొత్తం బకాయి సొమ్ము రూ. **35,89,344.47/-** (ముప్పై అయిదు లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మరియు నలభై ఏడు పైసలు మాత్రమే) (లోన్ సదుపాయం నం. **1** మరియు **2**పై) **28.05.2025** నాటికి. |

పైన పేర్లు ఇవ్వబడిన రుణ గ్రహీత(లు) రుణ ఖాతా(ల)లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీ నిర్వహించే మామూలు వ్యాపార నిర్వహణలో తేలిందేమిటంటే నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, బకాయివున్న మొత్తాన్ని కాలమ్ డి సూచిస్తోంది.
రుణ గ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రెగ్యులేటరి అథారిటి జారీచేసిన ఆస్తుల వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాల లోపల సదరు రుణ ఖాతాను కంపెనీ నిరర్థక ఆస్తిగా వర్గీ కరించడమైనది (కాలమ్ సిలో తేదీ నాటికి ఉన్నట్లుగా). అనంతరం, ప్రతి రుణగ్రహీతకు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసులు కూడా జారీచేయడమైనది.
పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయినవడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డి లో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్నీ చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై రుణగ్రహీత(లు)ను కంపెనీ కోరుతోంది, అలా చెల్లించని పక్షంలో, పైన కాలమ్ బిలో తెలియజేసిన తనఖాఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కంపెనీకి హక్కువుంది మరియు చట్టంలో కంపెనీకి లభించే ఎలాంటి ఇతర చర్యలను కూడా తీసుకుంటుంది.
సర్ఫేయిసి చట్టం సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం, "బహిరంగ వేలం ద్వారా, ప్రజల నుంచి కొటేషన్, టెండర్ పిలవడం ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విక్రయించేందుకు నోటీసు ప్రచురితమైన తేదీ వరకు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు అవుట్స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిస్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి."
సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులు వేటినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్ కోసం
(గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్గా పిలిచేవారు)
స్థలం : కర్నూలు
అధీకృత అధికారి

# హైదరాబాద్ అభివృద్ధిలో హెచ్- సిటీ గేమ్ చేంజర్

● నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది ● బడ్జెట్లో రూ.10వేల కోట్లు కేటాయించాం ● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ నగరాభివృద్ధిలో హెచ్ - సిటీ ప్రాజెక్ట్ గేమ్ చేంజర్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. దేశంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్ గా నగరాన్ని అభివృద్ధి చేయాలనే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి ఇది దిక్సూచిగా మారుతుందన్నారు. హెచ్- సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా రూ.45 కోట్లతో ఎన్ హెచ్ 65 నుంచి అమీన్ పూర్ వరకు చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులకు గురువారం ఆయన చందానగర్ లో శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. బడ్జెట్లో రూ.10వేల కోట్లకు పైగా నిధులు కేటాయించాం. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు, నగరాభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు రూ.7032 కోట్లతో ఫ్లై ఓవర్లు, అండర్పాస్లు, రోడ్డు విస్తరణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకే హెచ్-సిటీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం అని మంత్రి వివరించారు. ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, రహదారి నెట్వర్క్ను మెరుగుపరచడం, పర్యావరణహితంగా నగరాన్ని అభివృద్ధి చేయడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యాలు. రోజురోజుకీ పెరుగుతున్న జనాభాతో నగరంపై పడుతున్న ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. నగరవాసులకు సౌకర్యమంతమైన నాణ్యమైన జీవన శైలి అందుతుంది అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఇప్పటికే నగరంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో వేయి ఎలక్ట్రిక్ బస్సులను నడిపించేందుకు ప్రణాళికలు రూపొందించాం. వాటికి అదనంగా మరో 800 బస్సులను తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఇందుకు కేంద్రం సైతం సహకరించేందుకు ముందుకు వచ్చింది. ప్రస్తుతం నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏఐతో అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు కీలక ప్రాంతాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాదచారుల భద్రతకు పెద్ద పీట వేస్తున్నాం అని ఆయన చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధిని ఒక్క ప్రాంతానికే పరిమితం చేయకుండా నలువైపులకు విస్తరిస్తాం. మాపై కొందరూ పని గట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు. మంచి చేయాలని సంకల్పిస్తే హెచ్ సీయూ భూములు విషయంలో వారేం చేశారో మీరంతా గమనించారు. మా లక్ష్యం... ధ్యేయం ఒక్కటే అభివృద్ధి. మీకోసం పనిచేసే ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి... సహకరించండి అని మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు మంజుల, రాగం నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Muthoot Finance
వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్
GSTN - 37AABCT0343B1ZX
Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300,
Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.

**మొదటి వేలం తేదీ : 11.07.2025,10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నెం.4-161/2, కెటి వీరన్న కాంప్లెక్స్, ఆర్టీసీ బస్ స్టాండ్ దగ్గర (అచాంపేట్ తాలూకా)**
**2వ వేలం తేదీ : 14.07.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం 30-127, మొదటి అంతస్తు, అమరకృష్ణ లోడ్జ్, Sg రోడ్, జడ్చర్ల 509301, మెహబూబ్ నగర్, తెలంగాణ (మెహబూబ్ నగర్ జిల్లా)**
అచంపేట్(TE)(4572)- MSL- 13929, 14936,

**మొదటి వేలం తేదీ : 10.07.2025,10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D నెం 4-229-8 కర్నూల్ రోడ్ బేతంచెర్ల PH 08516-273666 (బేతంచెర్ల తాలూక్)**
**2వ వేలం తేదీ : 14.07.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838 మొదటి అంతస్తు Sbi మెయిన్ బ్రాంచ్ దగ్గర N.R పెట్ పార్క్ రోడ్ కర్నూలు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518001 (కర్నూలు జిల్లా)**
బేతంచెర్ల(AP)(3701)- MSL- 25702,

**మొదటి వేలం తేదీ : 08.07.2025,10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ LTD, #6-14-2 R.S. రోడ్ కొత్తపేట (ధోన్ తాలూకా)**
**2వ వేలం తేదీ : 14.07.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838 మొదటి అంతస్తు Sbi మెయిన్ బ్రాంచ్ దగ్గర N.R పెట్ పార్క్ రోడ్ కర్నూలు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518001 (కర్నూలు జిల్లా)**
డోన్(AP)(3115)- MPL- 901,

**మొదటి వేలం తేదీ : 11.07.2025,02:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం 30-127, మొదటి అంతస్తు, అమరకృష్ణ లోడ్జ్, Sg రోడ్, జడ్చర్ల 509301 (మహబూబ్ నగర్ తాలూకా)**
**2వ వేలం తేదీ : 14.07.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం 30-127, మొదటి అంతస్తు, అమరకృష్ణ లోడ్జ్, Sg రోడ్, జడ్చర్ల 509301, మెహబూబ్ నగర్, తెలంగాణ (మెహబూబ్ నగర్ జిల్లా)**
జడ్చర్ల(AP)(2214)- MPL- 142, మహబూబ్నగర్-పద్మావతి కాలనీ(3388)- MPL- 730,

**మొదటి వేలం తేదీ : 09.07.2025,01:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838 మొదటి అంతస్తు SBI ప్రధాన బ్రాంచ్ దగ్గర, పెట్ పార్క్ రోడ్ దగ్గర, కర్నూలు (కర్నూలు తాలూకా)**
**2వ వేలం తేదీ : 14.07.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838 మొదటి అంతస్తు Sbi మెయిన్ బ్రాంచ్ దగ్గర N.R పెట్ పార్క్ రోడ్ కర్నూలు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518001 (కర్నూలు జిల్లా)**
కర్నూలు-N R పేట(2023)- MSL- 19152, 19397, 20959, MHL- 3844, MLM- 685, HDL- 68, కర్నూలు - పుల బజార్ (3717)- MHL- 4003,

**మొదటి వేలం తేదీ : 11.07.2025,12:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం 478.488.49 నాగర్ కర్నూల్ (నగర్ కర్నూల్ తాలూక్)**
**2వ వేలం తేదీ : 14.07.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం 30-127, మొదటి అంతస్తు, అమరకృష్ణ లోడ్జ్, Sg రోడ్, జడ్చర్ల 509301, మెహబూబ్ నగర్, తెలంగాణ (మెహబూబ్ నగర్ జిల్లా)**
నాగర్కర్నూల్(AP)(2805)- MPL- 1663,

**మొదటి వేలం తేదీ : 08.07.2025,01:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, రబ్బాని కాంప్లెక్స్ ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా K.G రోడ్ నందికొట్కూరు (నందికొట్కూరు తాలూక్)**
**2వ వేలం తేదీ : 14.07.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838 మొదటి అంతస్తు Sbi మెయిన్ బ్రాంచ్ దగ్గర N.R పెట్ పార్క్ రోడ్ కర్నూలు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518001 (కర్నూలు జిల్లా)**
నందికొట్కూరు(AP)(2619)- MHL- 3584,

**మొదటి వేలం తేదీ : 10.07.2025,01:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D నెం2-41-KB 3 అప్స్టార్సోప్ శ్రీనివాస్ ఆప్టికల్స్ఎస్.కె రోడ్నందియల్ (నంద్యాల తాలూక్)**
**2వ వేలం తేదీ : 14.07.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838 మొదటి అంతస్తు Sbi మెయిన్ బ్రాంచ్ దగ్గర N.R పెట్ పార్క్ రోడ్ కర్నూలు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518001 (కర్నూలు జిల్లా)**
నంద్యాల-సంజీవ్ నగర్(2302)- MAL- 7788, 10718,

**మొదటి వేలం తేదీ : 09.07.2025,10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం 21/172 సాయి బాబా టెంపుల్ మెయిన్ రోడ్ ఆదోని (ఆదోని తాలూకా) పక్కన ఉన్న మొదటి అంతస్తు హాట్లీ కాంప్లెక్స్**
**2వ వేలం తేదీ : 14.07.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-40/838 మొదటి అంతస్తు Sbi మెయిన్ బ్రాంచ్ దగ్గర N.R పెట్ పార్క్ రోడ్ కర్నూలు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518001 (కర్నూలు జిల్లా)**
యెమ్మిగనూరు(AP)(2024)- MAL- 16302,

గమనిక:- వేలం వేసే తేదీ (7.07.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : కర్నూలు
Date : 26.06.2025
For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

# 42% రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

● స్థానిక ఎన్నికలపై హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నాం ● రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ తీర్పు ప్రకారం, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడారు.తెలంగాణ హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30 లోగా నిర్వహించాలని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును మేము స్వాగతిస్తున్నాం అని తెలిపారు. ఇప్పటికే బీసీ రిజర్వేషన్లకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి గారు మద్దతు ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ గారు స్వయంగా స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను ఇవ్వాల్సిన అధికారం, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ృా ప్రకారం ఈ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ అధికారాన్ని వినియోగించుకుని బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీని ప్రకటించింది. మేనిఫెస్టోలో కూడా అదే హామీ ఇచ్చారు. ఇప్పుడు దానిప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలన్నారు.కొందరు 50 శాతం సీలింగ్ పేరుతో సుప్రీంకోర్టు లేదా హైకోర్టు స్టే ఇస్తుందేమో అనే వాదనలు చేస్తున్నారు. ఇది పూర్తిగా తప్పుదారి పట్టించే గోబెల్స్ ప్రచారం మాత్రమే. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా సుప్రీంకోర్టు 60 శాతం వరకూ రిజర్వేషన్లు గరిష్టంగా ఉంటాయనే అభిప్రాయాన్ని ప్రకటించింది. గతంలో సుప్రీంకోర్టే కొన్ని సందర్భాల్లో 50 శాతం సీలింగ్ అనేది రాజ్యాంగంలో లేదు, అవసరమైతే దాన్ని దాటి వెళ్ళవచ్చని వ్యాఖ్యానించిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి బీసీ జనాభా లెక్కలు తేల్చింది. ఆ లెక్కల ప్రకారం రాష్ట్రంలో బీసీలు 42 శాతం కన్నా ఎక్కువగా ఉన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న అభిప్రాయంతో అసెంబ్లీలో చట్టం కూడా చేశారు. రాజ్యాంగపరంగా, న్యాయపరంగా ఎలాంటి అడ్డంకులు లేవు. ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేసింది. జనాభా లెక్కలు ఉన్నాయి. డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఉంది. అలాంటి స్థితిలో 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించడంలో ఎలాంటి అడ్డంకి లేదు. హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ స్పష్టంగా డిమాండ్ చేస్తోందన్నారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
27 జూన్ 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

# అంతరిక్షంలో భారత్ ధ్రువతారలు!

మన దేశం ఎన్నో రంగాల్లో ఎదిగింది. కానీ, అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయం ఎంతో ప్రత్యేకం. ఒకప్పుడు అంతరిక్షానికి వెళ్లడం అంటే కేవలం అమెరికా, రష్యా దేశాలకే సాధ్యమయ్యే విషయం. అలాంటి పరిస్థితిలో, భారతదేశం తన కాళ్లపై నిలబడి, నేడు ప్రపంచం ముందే తలెత్తుకునేలా చేశింది.

1984లో రాకేష్ శర్మ అనే భారతీయుడు తొలిసారిగా అంతరిక్షానికి వెళ్లాడు. అప్పట్లో "భారత్ భూమి పై నుంచి ఎలా కనిపిస్తుంది?" అని ప్రధాని ఇందిరా గాంధీ అడిగితే, ఆయన "సారే జహాసే అచ్చా" అని చెప్పిన మాటలు ఇప్పటికీ దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయి. అంతటి గొప్ప ఘనత సాధించిన తర్వాత, భారత శాస్త్రవేత్తలు ఇంకా ముందుకు సాగారు. ఇప్పుడు మన దేశం స్వయంగా అంతరిక్ష నౌకలను తయారు చేస్తోంది. చంద్రయాన్, మార్స్ మిషన్ లాంటి విజయాలతో భారత్ పేరు ప్రతిష్ఠలు పెరిగాయి.

ఇటీవల గగన్ యాన్ మిషన్ ద్వారా శుబాన్ను శుక్లా అనే యువకుడు భారత అంతరిక్ష ప్రయాణంలో కీలకంగా నిలిచాడు. అదే సమయంలో మన తెలుగు రాష్ట్రాల నుంచి జాహ్నవి దంగేటి అనే యువతి, అంతరిక్ష రంగంలో మరో కొత్త అధ్యాయాన్ని రాసింది. జాహ్నవి ప్రస్తుతం అంతరిక్ష పరిశోధన రంగంలో ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందింది. అమెరికాలో జరిపిన ప్రత్యేక శిక్షణలో ఆమె పాల్గొని, అంతరిక్ష ప్రయాణానికి ఎంపికయ్యింది. తెలుగు అమ్మాయి అంతరిక్షానికి వెళ్లబోతుండటం గర్వకారణం.

మన యువత అంతరిక్షంలో అడుగుపెట్టడం కేవలం వ్యక్తిగత విజయం కాదు. ఇది దేశ భవిష్యత్తుకూ, నూతన తరాలకు ఎంతో ప్రేరణనిచ్చే విషయం. భారతదేశం ఇప్పుడు చంద్రయాన్, మార్స్ మిషన్, గగన్ యాన్ లాంటి గొప్ప ప్రయోగాలతో ప్రపంచ ఖగోళ రంగంలో అగ్రగామిగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో, మనం భారత అంతరిక్ష ప్రయాణాన్ని, రాకేష్ శర్మ మొదలు, సుబాన్ను శుక్లా, జాహ్నవి దంగేటి వరకు ఉన్న ప్రయాణం కూడా స్ఫూర్తిదాయకం.

1950లలో స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం తన సాంకేతిక రంగంలో స్వయంప్రతిపత్తి సాధించేందుకు ప్రయత్నించింది. 1969లో ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) స్థాపనతో భారత అంతరిక్ష రంగానికి బలమైన పునాది పడింది. ఆ తరువాత చిరకాలం భారత శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు విశ్వాంతరిక్షంలో భారత పతాకాన్ని ఎగురవేసేందుకు కృషి చేస్తున్నారు. 1984లో రాకేష్ శర్మ, భారతదేశం తరఫున తొలిసారిగా అంతరిక్షానికి వెళ్లిన గొప్ప ఘనతను సాధించారు. ఆయన సోవియట్ యూనియన్ నిర్వహించిన సోయుజ్-టి 11 మిషన్ ద్వారా అంతరిక్షానికి వెళ్లారు. అంతర్జాతీయ స్థాయిలో భారత్ ఖ్యాతిని పెంచిన ఈ ప్రయాణంలో రాకేష్ శర్మ అక్కడి నుంచే "హిందుస్తాన్ జిందాబాద్" అంటూ ప్రసంగించారు.

2024లో భారత అంతరిక్ష రంగంలో మరో మైలురాయిగా, శుబాన్ను శుక్లా తన అరుదైన అంతరిక్ష ప్రయాణంతో చరిత్ర సృష్టించారు. అతను గగన్ యాన్ మిషన్‌కు భాగంగా ఎంపికై, భారత అంతరిక్ష ప్రయాణికుల్లో ఒకరిగా నిలిచారు. ఉత్తరప్రదేశ్‌లో జన్మించిన శుబాన్ను చిన్నతనం నుంచి అంతరిక్షపై మక్కువ కలిగి ఉన్నారు. ఆయన పునాది భారత వైమానిక దళంలోనే పడింది. ఈ ప్రయాణంతో భారత గగన్ యాన్ ప్రాజెక్టుకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది.

జాహ్నవి దంగేటి ఇటీవల అంతరిక్ష ప్రయాణానికి ఎంపికై, తెలుగు ప్రజలకు గర్వకారణమై నిలిచారు. ఆమె చిన్ననాటి నుంచే అంతరిక్ష పరిశోధన పట్ల ఆసక్తితో, హైదరాబాద్ లోని ప్రముఖ విద్యాసంస్థలలో చదువుకుని, అమెరికాలో అంతరిక్ష శిక్షణలో పాల్గొన్నారు. జాహ్నవి అమెరికాలో నిర్వహించిన అంతరిక్ష శిక్షణా కార్యక్రమంలో పాల్గొని, అంతరిక్షంలో ప్రయాణించే తొలి తెలుగు యువతిగా గుర్తింపు పొందారు. ఆమె ప్రపంచ ఖగోళ రంగంలో మహిళల ప్రతిభను చాటిచెప్పారు.

భారతదేశం ప్రస్తుతం చంద్రయాన్, మార్స్ ఆర్బిటర్, అదిత్య-ఎల్ 1 వంటి అనేక అంతరిక్ష మిషన్లను విజయవంతంగా చేపట్టింది. గగన్ యాన్ మిషన్ ద్వారా భారతీయులను స్వదేశీ ప్రయోగశాల నుండి అంతరిక్షానికి పంపే ఘనత భారతదేశం సాధించబోతోంది. ఇది భారత్ అంతరిక్ష రంగంలో కొత్త దశ ప్రారంభించనుంది. సునితా విలియమ్స్ వంటి భారత మూలాలు కలిగిన మహిళలు అంతరిక్షంలో గొప్ప సేవలు అందించారు. ఇప్పుడు జాహ్నవి దంగేటి వంటి యువతులు భారత అంతరిక్ష రంగానికి కొత్త రక్తం నింపుతున్నారు. భారత మూలాలు కలిగిన తొలి మహిళగా కల్పనా చావ్లా 1997లో కొలంబియా స్పేస్ షటిల్ ద్వారా అంతరిక్ష ప్రయాణం చేశారు. ఆమె సాహసోపేతమైన ప్రస్థానం ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచింది. 2003లో కొలంబియా యాత్రలో జరిగిన దుర్ఘటనలో ఆమె ప్రాణాలు కోల్పోయారు. అయినా, ఆమె ధైర్యం, కృషి, అంకితభావం భారతీయ యువతకు మార్గదర్శకంగా నిలిచింది.

భారతదేశం తన అంతరిక్ష ప్రయాణాన్ని ప్రపంచానికి మేటి ప్రదర్శనగా నిలిపింది. రాకేష్ శర్మ తొలి అడుగు వేసిన దారిలో, శుబాన్ను శుక్లా, జాహ్నవి దంగేటి తదితరులు భారత గర్వాన్ని పెంచుతున్నారు. భవిష్యత్తులో భారత యువత అంతరిక్ష పరిశోధనలో మరిన్ని విజయాలను సాధించి, ప్రపంచ ఖగోళ రంగంలో భారత్ స్థానాన్ని శక్తివంతంగా నిలబెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయనడంలో సందేహం లేదు.

భారతీయులు అంతరిక్షంలో అడుగుపెట్టడం కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాదు, ఇది భారతదేశం భవిష్యత్తు శక్తిగా ఎదగడానికి ఒక కీలకమైన మార్గం. అంతరిక్ష రంగంలో మన ప్రజల భాగస్వామ్యం దేశాన్ని అనేక విధాలుగా శక్తివంతం చేస్తుంది. అంతరిక్ష పరిశోధనలో సంపాదించే జ్ఞానం, సాంకేతికత దేశంలోని ఇతర రంగాల్లో వినియోగపడుతూ దేశ అభివృద్ధికి తోడ్పడుతుంది. ఉపగ్రహాలు, కమ్యూనికేషన్, నావిగేషన్, వాతావరణ విశ్లేషణ, వ్యవసాయం వంటి రంగాల్లో ఈ సాంకేతికత పెద్ద సహాయం చేస్తుంది.

అంతరిక్ష రంగంలో అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మద్దతుగా నిలుస్తుంది. అంతరిక్ష పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, భారతీయులు ఈ రంగంలో కృషి చేయడం ద్వారా కొత్త ఉద్యోగాలు, పెట్టుబడులు, అంతర్జాతీయ వాణిజ్యంలో భాగస్వామ్యం పెరుగుతుంది. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి కీలకంగా మారుతుంది. అలాగే, అంతరిక్ష సాంకేతికత రక్షణ రంగంలో కూడా అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉపగ్రహాల సహాయంతో దేశ భద్రత మరింత పటిష్టమవుతుంది. యుద్ధ వ్యూహాలు రూపొందించడం, శత్రు దేశాల రికార్డులను పర్యవేక్షించడం సులభతరం అవుతుంది.

అంతరిక్ష రంగంలో భారతీయుల విజయాలు దేశ ప్రజలకు గర్వాన్ని అందిస్తాయి. ఈ విజయాలు భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని, విశ్వస్థానం తెచ్చిపెడతాయి. యువతలో ఉత్సాహం, ప్రేరణ పెరిగి వారు సైన్సు, టెక్నాలజీ రంగాల్లో ముందడుగు వేయడానికి దారి సుగమం అవుతుంది. అంతేకాక, అంతరిక్షయాత్రికులు, శాస్త్రవేత్తల కథలు భారత యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయి. వారు దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తారు.

మొత్తానికి, భారతీయులు అంతరిక్షంలో అడుగుపెట్టడం దేశ అభివృద్ధికి, భద్రతకు, సాంకేతిక పురోగతికి ఒక శక్తివంతమైన పునాది. రాకేష్ శర్మ, శుబాన్ను శుక్లా, జాహ్నవి దంగేటి వంటి ప్రతిభావంతులే కాదు, ప్రతి భారతీయుడి కల నెరవేరే దారిలో ఇది ఒక మైలురాయి. భవిష్యత్తులో మన దేశం ఆకాశంలో మాత్రమే కాదు, భవిష్యత్తుని కూడా కట్టిపడేస్తూ ప్రపంచంలోని అగ్రస్థానాలను అధిగమించే శక్తిగా ఎదుగుతుందని నమ్మకం మనం కలిగి ఉండాలి. ఇది దేశ ప్రజల కలలను నెరవేర్చే సాహసప్రయాణం. అందరూ కలిసికట్టుగా కృషి చేస్తే, భారత ఆకాశాలు మరింత వెలుగులతో నిండిపోతాయి. భారతదేశం అంతరిక్ష రంగంలో గెలుపు సాధిస్తూ, ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుంది.




# భవిషత్తులో టెక్ లీడర్ గా భారత్!

■ భారత్ టెక్ శక్తిగా అవతరిస్తోంది ■ ఏఐతో వ్యవసాయం నుంచి రక్షణవరకు విప్లవం
■ ఫిన్‌టెక్‌లో ప్రపంచంలోనే అగ్రగామి భారత్ ■ క్వాంటం టెక్నాలజీకి భారత్ భారీ దూకుడు
■ సాంకేతికతతో సుస్థిర అభివృద్ధి లక్ష్యం

తేజస్వి
హైదరాబాద్

ప్రపంచం నేటి డిజిటల్ యుగంలో అత్యంత వేగంగా మారుతున్న నేపథ్యంలో, సాంకేతికతే దేశాల శక్తి, విజయాల కీలకమైన మంత్రంగా నిలిచింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్వాంటం టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో ప్రగతి, ఆ దేశాలను ఆర్థిక, రక్షణ, రాజకీయ రంగాల్లో అంతర్జాతీయ నాయకత్వ స్థానానికి తీసుకెళ్తుంది. ఈ సాంకేతికతలను సక్రమంగా స్వీకరించి, వినియోగించుకునే దేశాలు మాత్రమే భవిష్యత్తులో ప్రపంచ వేదికపై అగ్రశ్రేణిలో నిలబడగలవు. అందుకే, సాంకేతిక శక్తితో ప్రపంచ నాయకత్వాన్ని సాధించడం అనేది ఈ కాలంలో ప్రతి దేశమూ లక్ష్యంగా పెట్టుకోవాల్సిన అత్యంత అవసరమైన పని.

ప్రపంచ దేశాల మధ్య సాంకేతిక యుద్ధం రోజురోజుకీ పెరుగుతోంది. ఎవరు ముందు మేధస్సుతో, సాంకేతిక పరిజ్ఞానంతో నిలబడతారో, వారే భవిష్యత్తును నియంత్రిస్తారు. భారతదేశం కూడా ఈ పోటీలో కీలకంగా నిలవాలంటే కృత్రిమ మేధస్సు, క్వాంటం సాంకేతికత, ఫిన్‌టెక్ రంగాల్లో దూసుకుపోవాలి. గడిచిన పది సంవత్సరాల్లో ఈ మూడు రంగాల్లో భారత్ చేసిన పురోగతిని పరిశీలిస్తే, భారత్ సాంకేతిక శక్తిగా ఎలా ఎదుగుతోందో మనం అర్థం చేసుకోవచ్చు.

కృత్రిమ మేధస్సు అంటే మనుషుల మేధస్సును అనుకరించే సాంకేతికత. కంప్యూటర్లు, యంత్రాలు, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని ఇది సాధ్యముచేస్తుంది. భారతదేశం ఈ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి 2018లో 'నేషనల్ స్ట్రాటజీ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' పేరుతో ప్రత్యేక దిశానిర్దేశక ప్రణాళికను రూపొందించింది.

ఈ ప్రణాళిక కింద ఆరోగ్య రంగం, వ్యవసాయం, విద్య, స్మార్ట్ సిటీస్, రక్షణ రంగాల్లో ఏ ఐ వినియోగాన్ని పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం భారతదేశంలో అనేక ఏఐ స్టార్టప్‌లు ప్రారంభమయ్యాయి. ఏ ఐ ఆధారంగా ఆటోమేటెడ్ సేవలు, రోగ నిర్ధారణ పద్ధతులు, వ్యవసాయ పరికరాలు అభివృద్ధి అవుతున్నాయి. విద్యా రంగంలో ఏఐ ఆధారంగా పిల్లలకు వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా బోధనా విధానాలు అందుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఖచ్చితమైన సమాచారం అందించేందుకు ఏఐ వ్యవస్థలు ఉపయోగపడుతున్నాయి. ఇది భారత వ్యవసాయాన్ని సమర్థవంతంగా మార్చుతోంది.

అలాగే, భారతదేశం క్వాంటం సాంకేతికతపై దృష్టిపెడుతోంది. 2020లో కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ క్వాంటం టెక్నాలజీ మిషన్'ను ప్రారంభించింది. దీని కింద రూ.8,000 కోట్ల పెట్టుబడిని కేటాయించింది. క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం కమ్యూనికేషన్, క్వాంటం రహస్యీకరణలో భారత్ స్వతంత్రంగా ముందుకు సాగాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ నేపథ్యంలో భారతదేశంలోని ఐఐటిలు, డి ఆర్ డి ఓ వంటి ప్రముఖ సంస్థలు క్వాంటం పరిశోధనలను వేగవంతం చేశాయి. ప్రస్తుతం భారత్‌లోని పరిశోధకులు ప్రపంచస్థాయిలో క్వాంటం రంగంలో కొత్త ఆవిష్కరణలను చేస్తున్నారు. దీని ఫలితంగా రక్షణ రంగం, అంతరిక్ష పరిశోధన, సమాచార భద్రత మరింత బలోపేతం అవుతోంది.

ఫిన్‌టెక్ రంగం విషయానికి వస్తే, భారతదేశం ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ చెల్లింపుల మార్కెట్‌గా ఎదిగింది. యుపీఐ సేవల ద్వారా రోజుకి కోట్లాది లావాదేవీలు జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలకు కూడా మొబైల్ బ్యాంకింగ్, డిజిటల్ వాలెట్‌లు అందుబాటులోకి వచ్చాయి.

2016లో నోట్ల రద్దు అనంతరం డిజిటల్ చెల్లింపులకు భారీగా ప్రోత్సాహం లభించింది. దీని తర్వాత ప్రభుత్వం ఫిన్‌టెక్ రంగానికి అనుకూలమైన విధానాలను అమలు చేస్తోంది. దీంతో చిన్న వ్యాపారులకు, రైతులకు, స్వయం సహాయ గ్రూపులకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుతున్నాయి. భారతదేశం ఇటీవల ఫిన్‌టెక్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన పురోగతిని సాధించింది. ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) తాజా నివేదిక ప్రకారం, ఫిన్‌టెక్ సేవల వినియోగంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచింది. డిజిటల్ చెల్లింపులు, మొబైల్ బ్యాంకింగ్, ఆర్థిక సాంకేతిక పరిష్కారాల్లో భారత్ గొప్పగా ముందుకు దూసుకెళ్తోంది.

ప్రస్తుతం భారత్‌లో సుమారుగా 87 శాతం ప్రజలు డిజిటల్ ఆర్థిక సేవలను వినియోగిస్తున్నారు. ప్రపంచ సగటు 64 శాతంతో పోలిస్తే ఇది ఎంతో అధికం. ఇందుకు ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న డిజిటల్ ఇండియా కార్యక్రమం. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సేవలు విస్తరించడంతో డిజిటల్ చెల్లింపుల వినియోగం భారీగా పెరిగింది.

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలు భారతదేశంలో డిజిటల్ చెల్లింపులకు నూతన దిశను చూపించాయి. నిత్యం కోట్లాది రూపాయల లావాదేవీలు యూపీఐ ద్వారా జరుగుతున్నాయి. ఇది కేవలం నగరాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంది.

ఇంకా, భారతదేశంలో ఫిన్‌టెక్ రంగంలో అనేక స్టార్టప్‌లు ముందుకు వస్తున్నాయి. యువత ఆధ్వర్యంలో ఏర్పడిన ఈ సంస్థలు ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన ఆర్థిక సేవలను అందిస్తున్నాయి. ఫిన్‌టెక్ రంగంలో బ్లాక్‌చెయిన్, డేటా రహస్యీకరణ వంటి ఆధునిక సాంకేతికతల వినియోగం పెరుగుతోంది.

భారతదేశం డిజిటల్ చెల్లింపుల విభాగంలో ప్రపంచానికి మార్గదర్శిగా నిలుస్తోంది. దీని ఫలితంగా పారదర్శక ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతోంది. నల్లధనం నియంత్రణ, అవినీతి నివారణ, ప్రభుత్వ నిధుల సరైన వినియోగానికి డిజిటల్ ఆర్థిక సేవలు ఎంతో దోహదం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఫిన్‌టెక్ రంగంలో భారత్‌ను మరింత బలపడించేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. గ్రామీణ ప్రాంతాలకు సైతం బ్యాంకింగ్ సేవలను విస్తరించేందుకు పథకాలు రూపొందించాయి. ప్రజలందరికీ ఆర్థిక సేవలు అందుబాటులోకి రావడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం ఏర్పడుతోంది. భవిష్యత్‌లో భారత్ ఫిన్‌టెక్ రంగంలో అగ్రస్థానాన్ని మరింత బలంగా నిలుపుకోవాలంటే సైబర్ భద్రత, డిజిటల్ అవగాహన, యువతకు నైపుణ్య శిక్షణ వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. అంతేకాక, అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంచుకోవడం ద్వారా భారత్‌ను గ్లోబల్ ఫిన్‌టెక్ కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా, తాజా వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక ద్వారా భారతదేశం ఫిన్‌టెక్ రంగంలో ప్రపంచ నాయకత్వాన్ని సాధించినట్లు స్పష్టమైంది. దీన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా భారత్ ఆర్థికంగా, సాంకేతికంగా, సామాజికంగా మరింత శక్తివంతమైన దేశంగా అవతరిస్తుంది.

అంతేకాక, ఫిన్‌టెక్ రంగంలో బ్లాక్‌చెయిన్ ఆధారిత రహస్యీకరణ పద్ధతులు కూడా అభివృద్ధి చెందుతున్నాయి. రుణాల పంపిణీ, భూమి రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ సేవల సరళత కోసం ఫిన్‌టెక్ పరిష్కారాలు వినియోగంలోకి వస్తున్నాయి. ఈ విధంగా భారత్ ఈ మూడు కీలక సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోంది. అయితే ప్రపంచ నాయకత్వం సాధించాలంటే మరిన్ని చర్యలు తీసుకోవాలి. పరిశోధనకు భారీ పెట్టుబడులు, యువతకు నైపుణ్య శిక్షణ, అంతర్జాతీయ భాగస్వామ్యం, స్టార్టప్‌లకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 'డిజిటల్ ఇండియా', 'స్టార్టప్ ఇండియా', 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ద్వారా ఈ రంగాలను ప్రోత్సహిస్తోంది. వాటి ఫలితంగా %ూ×%, క్వాంటం, ఫిన్‌టెక్ రంగాల్లో కొత్త ఆవిష్కరణలు, పరిశోధనలు జరుగుతున్నాయి. భారత యువతలో సాంకేతిక ఆసక్తి పెరుగుతోంది. అనేక మంది యువ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు ప్రపంచ స్థాయిలో తమ ప్రతిభను చాటుతున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వానికి అవసరం-మరిన్ని పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయడం, ఆర్థిక వనరులను పెంచడం.

భవిష్యత్తులో భారతదేశం సాంకేతిక శక్తిగా ఎదగడం ద్వారా దేశ ఆర్థిక శక్తి పెరుగుతుంది. ఉద్యోగావకాశాలు సృష్టించబడతాయి. గ్రామీణ అభివృద్ధి జరుగుతుంది. సైనిక భద్రత బలోపేతం అవుతుంది. అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠ పెరుగుతుంది.

భారతదేశం ప్రస్తుతం ఫిన్‌టెక్, కృత్రిమ మేధస్సు, క్వాంటం సాంకేతికత వంటి కీలక రంగాల్లో ప్రపంచంలో తన దారిని సుస్థిరం చేసుకుంటోంది. ఇదంతా కేవలం ఆర్థిక ప్రయోజనం కోసం మాత్రమే కాదు, దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణాభివృద్ధి, యువతకు అవకాశాలు సృష్టించడం కోసం జరుగుతోంది.

ఫిన్‌టెక్ రంగంలో భారతదేశం సాధించిన విజయాన్ని తాజా వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక ఘనంగా గుర్తించింది. ఇది కేవలం గణాంకాలు మాత్రమే కాదు, భారతీయుల సాంకేతిక ప్రతిభకు, ఆవిష్కరణశక్తికి నిదర్శనం. ప్రపంచంలోని అగ్రశక్తులతో పోటీ చేయగల స్థాయిలో మన యువత, మన పరిశోధకులు, మన పారిశ్రామికవేత్తలు ముందుకు సాగుతున్నారు.

ఈ దిశగా మరింత ముందుకెళ్లాలంటే ప్రభుత్వం, ప్రజలు, పరిశ్రమలు కలిసి పని చేయాలి. సాంకేతిక శిక్షణ, నైపుణ్య అభివృద్ధి, పరిశోధనల ప్రోత్సాహం, భద్రతా వ్యవస్థల బలోపేతం కీలకం. గ్రామీణ ప్రాంతాల వరకు డిజిటల్ సేవలు చొప్పించాలి. ప్రతి వ్యక్తి ఆర్థిక సేవలను సులభంగా వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలి.

భారతదేశం ముందున్న మార్గం సవాళ్లతో కూడుకున్నదే అయినా, మనదగ్గర ఉన్న మేధస్సు, సాంకేతిక పరిజ్ఞానం, యువశక్తి ఈ సవాళ్లను అవకాశాలుగా మార్చగలదు. ఫిన్‌టెక్ రంగంలో నేడు మనం సాధించిన స్థానం, రేపు కృత్రిమ మేధస్సు, క్వాంటం సాంకేతికతలతో కలిసి భారతదేశాన్ని గ్లోబల్ సూపర్ పవర్‌గా తీర్చిదిద్దే మార్గాన్ని వేస్తుంది.

సాంకేతికతతో ప్రగతి సాధించడమే కాదు, ప్రతి భారతీయుని జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడం, దేశాన్ని ఆర్థికంగా, సైనికంగా, సాంస్కృతికంగా ప్రపంచంలో గర్వపడే స్థాయికి తీసుకెళ్లడం మన లక్ష్యం కావాలి. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేస్తే భారతదేశ భవిష్యత్తు శక్తివంతంగా మారడం ఖాయం.

# ట్రంప్ టెంపరితనంతో ప్రమాదంలో ప్రపంచ శాంతి !

■ ఇరాన్ న్యూక్లియర్ ప్రదేశాలను "ఆపరేషన్ రైజింగ్ లయన్" కోడ్‌తో పేల్చేస్తున్న వైనం
■ నోబెల్ శాంతి బహుమతి కోసం అనేక మందితో మంతనాలు
■ అయినా ప్రపంచశాంతి దూతను తనేనని ప్రకటించుకునే యత్నం
■ అమెరికా దాడులతో చైనా, రష్యా ఇరా న్ ఏకమైతే 3వ ప్రపంచ యుద్ధానికి అవకాశం

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఇరాన్ చేస్తున్న అణ్వాయుధాల తయారీ ప్రయత్నాలను వ్యతిరేకించిన ఇజ్రాయిల్ తీసుకున్న తీవ్ర నిర్ణయంతో ఇరాన్ న్యూక్లియర్ ప్రదేశాలను లేదా ఫెసిలిటీలను నేరుగా "ఆపరేషన్ రైజింగ్ లయన్" కోడ్‌తో బాంబులతో పేల్చి మరో యుద్ధానికి తెర లేపారు ఇజ్రాయిలీ అగ్రనేత నేతన్యాహు. ఇప్పటికే ఉక్రెయిన్ - రష్యా, ఇజ్రాయిల్ - పాలస్తీనా యుద్ధాలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్న వేళ నేడు ఇజ్రాయిల్ - ఇరాన్ సంక్షోభం ముదిరినా వేళ అమెరికా 21 జూన్ 2025న ఇరాన్‌లోని మూడు అణ్వాయుధ తయారీ కేంద్రాలను బాంబులతో పేల్చడంతో ఈ సంక్షోభం మరో ప్రమాదకర మలుపు తిరగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. నేడు ఇజ్రాయిల్ పక్షాన అమెరికా చేసిన తీవ్ర దాడులతో చైనా, రష్యా ఇరాన్ పక్షాన చేరితే మరో 3వ ప్రపంచ యుద్ధానికి తెర లేస్తుందేమో అని పౌర సమాజం భయపడుతున్నది.

ఇప్పటికే గత 10 రోజులుగా జరుగుతున్న ఇజ్రాయిల్ - ఇరాన్ యుద్ధంలో ఇరాన్‌కు చెందిన 865 మంది చనిపోగా, 3,500ల వరకు గాయపడడం, టెహరాన్ నగరంలో కోట్ల డాలర్ల ఆస్తులు నష్టం కావడం జరిగింది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ చేసిన ప్రతి దాడుల్లో రాజధాని టెల్ ఎవీవ్‌తో పాటు ఇతర పౌర ఆవాసాలు నేలమట్టం కావడం, వంద వరకు ప్రాణాలు పోవడం, 500 వరకు గాయపడడంతో పాటు ప్రధాన రక్షణ కేంద్రాలే లక్ష్యంగా మారడం జరిగింది. ఇరాన్ సుప్రీమ్ లీడర్ అయెతుల్లా అలీ ఖోమినీని చంపడానికి కూడా వెనకాడబోమని ఇజ్రాయిల్ తెలుపడం ఈ యుద్ధ తీవ్రతను సూచిస్తున్నది.

ఇరాన్‌పై అమెరికా బాంబు దాడులు - చైనా, రష్యా ప్రతిస్పందనలు:

21 జూన్‌న అకస్మికంగా, అనూహ్యంగా అమెరికన్ అధ్యక్షుడు



డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఆక్షేపణీయ నిర్ణయంతో ఇరాన్‌లోని మూడు అణ్వాయుధ ప్రదేశాలు ఫర్డో, నటాంజ్, ఇస్ఫాహన్ కేంద్రాలను క్షణాల్లో నేలమట్టం చేయడంతో ఈ సంక్షోభం ముదిరి మరో భీకర యుద్ధంగా మారుతూ పాకానపడుతున్నట్లు తోస్తున్నది. ఇజ్రాయిల్ పక్షాన చేరి అమెరికా విజయవంతంగా చేసిన ఈ మూడు దాడులకు ప్రతిస్పందనగా చైనా, రష్యాలు ఇరాన్ పక్షాన చేరితే రానున్న రోజుల్లో 3వ ప్రపంచ యుద్ధ వాతావరణం నెలకొనవచ్చని అంచనా వేయడం జరుగుతున్నది. నేడు అమెరికా చేసిన బాంబు దాడులకు స్పందించిన చైనా ఈ చర్య మరో "ప్రమాదకర మలుపు తిరగవచ్చు (జేంజరస్ టర్నింగ్ పాయింట్)" అని తెలుపడం గమనార్హం. రెండు దేశాల మధ్య నెలకొన్న సంక్షోభంలో మూడవ దేశంగా అమెరికా దూరడంతో పాటు మిలటరీ చర్యలకు ఉపక్రమించడం సరైన నిర్ణయం కాదని, ఇది మరో యుద్ధానికి ఆజ్యం పోసినట్లు కనిపిస్తున్నదని చైనా విమర్శించడం చూస్తున్నాం. రష్యన్ అధ్యక్షులు పుతున్ మాట్లాడుతూ ఇజ్రాయిల్‌లో రష్యన్ భాష మాట్లాడే ప్రజలు 2 మిలియన్లకు పైగానే ఉన్నారని అంటూనే అనాదిగా రష్యా అరబ్, ఇస్లామిక్ దేశాలతో రష్యా మంచి సంబంధాలను కలిగి ఉందని తెలిపారు. నేడు యుద్ధ విరమణకు మార్గాలను వెతకాలని, కాల్పుల విరమణ చేసి చర్చలతో సమస్య పరిష్కారానికి కృషి చేయాలంటూ పరోక్షంగా అమెరికన్ ట్రంప్‌కు సలహా చురుకు ఇవ్వడం జరిగింది.

ఇరాన్‌పై అమెరికా చేసిన బాంబు దాడులు నేటి సంక్షోభ మంటలకు ఆజ్యం పోస్తున్నాయి. నేడు తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ ప్రతి చర్యలు ఎలా ఉండనున్నాయో అంచనాకు దొరకడం లేదు. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా తగు సమాధానం ఇస్తుందని ఇరాన్ విదేశాంగా మంత్రి స్పందించడా కొన మెరుపు. నేడు అన్ని విధాలుగా దెబ్బతిన్న ఇరాన్ తిరిగి ప్రతి చర్యలకు పూనుకోవడం ప్రశ్నార్థకంగానే తోస్తున్నది. నేడు ట్రంప్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో అమెరికా అంతర్గత సంక్షోభ నిరసన మంటలు కొనసాగడం, ప్రపంచ దేశాలు సుంకాల భారంతో వ్యతిరేకించడం జరుగుతోంది. ఇరాన్‌లోని బషేహర్ అణు కేంద్రంపై ఇజ్రాయిల్ దాడి జరిగితే నాటి "చెర్నోబిల్ తరహా మారణహోమం" జరగవచ్చని కూడా హెచ్చరిస్తున్నారు.

# అమిత్ షా కు ఇష్టం లేదనీ : ఇంగ్లీష్ భాష గొప్పతనం తగ్గిపోదు.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

ఇంగ్లీష్ భాష ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన, విస్తృతంగా మాట్లాడబడే భాషలలో ఒకటి. ఇది కేవలం ఒక భాష కాదు, సాంస్కృతిక, ఆర్థిక, విద్యా, సాంకేతిక రంగాలలో వంతెనగా పనిచేస్తుంది. భారత హోం శాఖ మంత్రి అమిత్ షా గారు ఇంగ్లీష్ మాట్లాడేవారిని అవమానకరంగా వ్యాఖ్యానించారనే సందర్భంలో, ఈ భాష యొక్క గొప్పతనాన్ని సరళంగా, ఉదాహరణలతో వివరిస్తూ ఈ వ్యాసం రాయబడింది.

ప్రపంచ సమైక్యతకు వంతెన:

ఇంగ్లీష్ భాష ప్రపంచంలోని వివిధ దేశాలు, సంస్కృతుల మధ్య సంభాషణకు సాధనంగా ఉంది. భారతదేశం వంటి బహుభాషా దేశంలో, హిందీ, తెలుగు, తమిళం వంటి భాషలతో పాటు ఇంగ్లీష్ ఒక సామాన్య భాషగా పనిచేస్తుంది. ఉదాహరణకు, ఒక తెలుగు వ్యక్తి, ఒక బెంగాలీ వ్యక్తితో ఇంగ్లీష్‌లో సులభంగా మాట్లాడగలడు. అంతర్జాతీయ సమావేశాలు, వాణిజ్య ఒప్పందాలు, దౌత్య సంబంధాలలో ఇంగ్లీష్ ఒక కీలక భాషగా ఉంది. ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలలో ఇంగ్లీష్ అధికారిక భాషగా ఉపయోగించబడుతుంది.

విద్యా, వృత్తి అవకాశాల ద్వారం:

ఇంగ్లీష్ భాష విద్య, ఉద్యోగ రంగాలలో అపారమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సాంకేతిక కంపెనీలు ఇంగ్లీష్‌ను ప్రధాన భాషగా ఉపయోగిస్తాయి. భారతదేశంలోని ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థలలో ఇంగ్లీష్‌లోనే బోధన జరుగుతుంది. ఉదాహరణకు, ఒక గ్రామీణ యువకుడు ఇంగ్లీష్ నేర్చుకొని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా అమెరికాలో ఉద్యోగం సంపాదించవచ్చు. ఇంగ్లీష్ లేకపోతే, అతని అవకాశాలు పరిమితమవుతాయి.

సాంకేతికత, ఇంటర్నెట్ భాష:

ఇంగ్లీష్ ఇంటర్నెట్, సాంకేతికత రంగాలలో ఆధిపత్య భాష. వికీపీడియా, యూట్యూబ్, గూగుల్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో అత్యధిక సమాచారం ఇంగ్లీష్‌లో ఉంటుంది. భారతీయ విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకోవడం వల్ల ఆన్‌లైన్ కోర్సులు, కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలలో ముందుకు వెళ్తున్నారు. ఉదాహరణకు, పైథాన్, జావా వంటి ప్రోగ్రామింగ్ భాషల డాక్యుమెంటేషన్ ఇంగ్లీష్‌లోనే ఉంటుంది. ఇంగ్లీష్ తెలియకపోతే, ఈ రంగాలలో రాణించడం కష్టం.

సాహిత్యం, సంస్కృతి వ్యాప్తి:

ఇంగ్లీష్ భాష ద్వారా ప్రపంచ సాహిత్యం, సినిమాలు, సంగీతం భారతీయులకు అందుబాటులోకి వచ్చాయి. షేక్స్‌పియర్, జేకే రౌలింగ్ వంటి రచయితల రచనలు, హాలీవుడ్ సినిమాలు ఇంగ్లీష్‌లోనే ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందాయి. అదేవిధంగా, భారతీయ రచయితలు అరుంధతీ రాయ్, సల్మాన్ రుష్దీ ఇంగ్లీష్‌లో రాసిన నవలలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఇంగ్లీష్ లేకపోతే, ఈ సాంస్కృతిక వినిమయం సాధ్యపడేది కాదు.

భారతదేశంలో ఇంగ్లీష్ ప్రాముఖ్యత

భారతదేశంలో ఇంగ్లీష్ ఒక అధికారిక భాషగా, న్యాయవ్యవస్థ, పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తుంది. సుప్రీం కోర్టు, పార్లమెంటు చర్చలలో ఇంగ్లీష్ వాడబడుతుంది. ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో చదివిన విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగాలలో ముందుకు వెళ్తున్నారు. ఉదాహరణకు, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలలో ఐటీ రంగంలో ఇంగ్లీష్ తప్పనిసరి.

సామాజిక గౌరవం, ఆత్మవిశ్వాసం:

ఇంగ్లీష్ మాట్లాడగలిగే వ్యక్తులు సమాజంలో గౌరవం, ఆత్మవిశ్వాసం పొందుతారు. ఇంగ్లీష్ నేర్చుకోవడం వల్ల గ్రామీణ యువతకు నగరాలలో, అంతర్జాతీయ స్థాయిలో సమానంగా పోటీపడే అవకాశం లభిస్తుంది. ఉదాహరణకు, ఒక రైతు కుమారుడు ఇంగ్లీష్ నేర్చుకొని బీపీవో ఉద్యోగంలో చేరి తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవచ్చు.

చివరిగా...ఇంగ్లీష్ భాషను అవమానించడం కంటే, దాని ప్రాముఖ్యతను గుర్తించి, భారతీయ భాషలతో సమన్వయం చేస్తూ ప్రోత్సహించాలి. ఇంగ్లీష్ ఒక భాష కాదు, అది జ్ఞానం, అనేక అవకాశాలు ఇచ్చే జ్ఞాన భాండాగారం, ప్రపంచ సమైక్యతకు ద్వారం. హిందీ, తెలుగు, సంస్కృతం వంటి భాషలతో పాటు ఇంగ్లీష్‌ను కూడా నేర్చుకోవడం ద్వారా భారతీయ యువత ప్రపంచ స్థాయిలో రాణించగలదు. అమిత్ షా గారికి ఈ భాష గొప్పతనాన్ని అర్థం చేసుకొని, అన్ని భాషలను సమానంగా గౌరవించే విధంగా మాట్లాడాలని కోరుతున్నాము. నిజానికి భాష యొక్క అవసరం భావ వ్యక్తీకరణ కు తోడ్పడేదే. ఒక్కొక్క సారి మౌనం కూడా భాషే. మన మనో భావాలను (ఫీలింగ్స్)ను వ్యక్తం చేస్తుంది. అన్ని భాషలూ గొప్పవే. ఇందులో ఎక్కువ, తక్కువ అనే అభిప్రాయాలు అవసరం లేదు. లిపి లేని భాషలు కూడా వేల సంఖ్యలో భావం పంచుకోవటానికి ఉపయోగపడుతున్నాయి. ఏది ఏమైనా మన "అమ్మ" భాష, మనం పెరిగిన పరిసరాల్లో వినిపించిన భాష, పాటశాలలో నేర్చుకున్న భాషలు మన విజ్ఞాన పరిధిలను విస్తరింపచేసేవే. ప్రతి భాషకు తనదైన ఒక ప్రత్యేక ఉంటుంది. ప్రతి భాషలో పదాలలో స్పష్టమైన ఉచ్చారణ ఆ భాషకు ప్రాణం. భాషలో ప్రాంతీయ "యాస" ఆ భాష కు ఆభరణం. ఏ భాష "యాస" ఆ భాష కు సహజ "సౌందర్యాన్ని", "సొగసును" ఆవిష్కరిస్తూంది. ఒక భాషలోని భావాలు సాహిత్యం ద్వారా వ్యక్తం అవుతుంది. ఈసారి సాహిత్యం ఇతర భాషల్లోకి అనువాదం చేయండితే కొంత మేరకు 'ఒరిజినాల్టీ ' తగ్గినప్పటికీ ఆ భాషలో భావాలు ఇతరులకు తెలియవస్తుంది. ఏ భాష అయినా సరే రాణించాలీ అంటే భాషకు ధారణ, గౌరవం లభించాలి . ఆ భాషకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉండాలి. రాజ్యం ఆధరణ ఎంత ఉంటే అంతగా ఆ భాష రాణిస్తుంది. మనకు ఎన్ని భాషలు తెలిస్తే అంతగా మన జ్ఞాన పరిధి అంతగా నలుదిశలా వ్యాపిస్తూంది. అన్ని భాషలను మన రాగద్వేషాలకు అతీతంగా ప్రేమించగలగాలి. అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఏ భాషను తక్కువ చేసి చూడరాదు. మనకు ఫలానా భాష రానంత మాత్రాన ఆ భాష వ్యర్థ కాదు. ఏ భాష గొప్పతనం దానిదే.



## స్పేస్ పాలసీపై సీఎం చంద్రబాబు సమీక్ష..

**25 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో స్పేస్ పాలసీ..**

- ప్రత్యక్షంగా 5 వేలు, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి..
- లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటుకు ప్రణాళికలు..

అమరావతి: 25 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో స్పేస్ పాలసీ రూపొందిస్తోంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. దీని ద్వారా ప్రత్యక్షంగా 5 వేలు, పరోక్షంగా 30 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు.. లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తోంది ప్రభుత్వం.. 25 నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీలు కూడా కల్పించనుంది.. విద్యార్థులను భాగస్వాములు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.. ఆకర్షణీయంగా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0 ఉండాలని ఆదేశించారు సీఎం చంద్రబాబు.. తుది పాలసీ రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు..కాగా, రక్షణ, అంతరిక్ష రంగంలో భారీగా పెట్టుబడులు సాధించేలా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ ఉండాలని ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు.. నూతనంగా తీసుకొచ్చే పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.50వేల కోట్లనుంచి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలన్న లక్ష్యాన్ని నిర్దేశించారు.డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాని పేర్కొన్నారు.. ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0పై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన విషయం విదితమే.. రక్షణ, ఏరోస్పేస్ రంగంలో నూతన సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్రబిందువుగా మారేలా ప్రయత్నించాలన్నారు. ఇక, ఈ రోజు స్పేస్ పాలసీ రూపకల్పనపై మరోసారి సమీక్ష నిర్వహించారు సీఎం చంద్రబాబు.

# సకాలంలో ప్రాజెక్టుల పూర్తి

- గనులు, రైల్వేలు, జల వనరులపై ప్రధాని సమీక్ష
- మారుమూల మరియు ఆకాంక్షాత్మక జిల్లాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం
- ఐసిటి-ఆధారిత, బహుళ-మోడల్ వేదిక
- 48వ ప్రగతి సమావేశానికి ప్రధానమంత్రి అధ్యక్షత
- పలు అంశాలపై అధికార గణానికి సూచనలు, కీలక ఆదేశాలు



న్యూఢిల్లీః గనులు, రైల్వేలు మరియు జల వనరులలోని కీలక ప్రాజెక్టులను ప్రధానమంత్రి సమీక్షిస్తున్నారుబీ నిర్ణీత సమయంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు ఆరోగ్య సమానత్వంపై దృష్టి: మారుమూల మరియు ఆకాంక్షాత్మక జిల్లాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలని రాష్ట్రాలను కోరుతున్న ప్రధాని రక్షణ స్వావలంబన యొక్క వ్యూహాత్మక పాత్రను ప్రధానమంత్రి హైలైట్ చేస్తున్నారుబీ దేశవ్యాప్తంగా ఉత్తమ పద్ధతులను అవలంబించడాన్ని ప్రోత్సహిస్తున్నారు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాలను సజావుగా ఏకీకృతం చేయడం ద్వారా ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ మరియు సకాలంలో అమలును ప్రోత్సహించే లక్ష్యంతో ఐసిటి-ఆధారిత, బహుళ-మోడల్ వేదిక అయిన ప్రగతి యొక్క 48వ సమావేశానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు ఉదయం సౌత్ బ్లాక్లో అధ్యక్షత వహించారు.సమావేశంలో, గనులు, రైల్వేలు మరియు జల వనరుల రంగాలలోని కొన్ని కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రధానమంత్రి సమీక్షించారు.

ఆర్థిక వృద్ధి మరియు ప్రజా సంక్షేమానికి కీలకమైన ఈ ప్రాజెక్టులను కాలక్రమాలు, ఇంటర్-ఏజెన్సీ సమన్వయం మరియు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి సమీక్షించారు.

ప్రాజెక్టు అమలులో జాప్యం వల్ల ఆర్థిక వ్యయం పెరగడం, పౌరులకు అవసరమైన సేవలు మరియు మౌలిక సదుపాయాలు సకాలంలో అందుబాటులో లేకపోవడం అనే రెండు రకాల నష్టాలు సంభవిస్తాయని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. జీవితాలను మెరుగుపరచడానికి అవకాశాలను అనువదించడానికి ఫలితాల ఆధారిత విధానాన్ని అవలంబించాలని కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి అధికారులను ఆయన కోరారు.ప్రధానమంత్రి-ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక సదుపాయాల మిషన్ సమీక్ష సందర్భంగా, ఆశావహ జిల్లాలతో పాటు మారుమూల, గిరిజన మరియు సరిహద్దు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలని ప్రధానమంత్రి అన్ని రాష్ట్రాలను కోరారు.

పేదలు, అట్టడుగు వర్గాలకు మరియు వెనుకబడిన జనాభాకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు సమాన ప్రాప్యత ఉండేలా చూసుకోవాలని మరియు ఈ ప్రాంతాలలో కీలకమైన ఆరోగ్య సేవలలో ఉన్న అంతరాలను పూడ్చడానికి తక్షణ మరియు నిరంతర ప్రయత్నాలకు పిలుపునిచ్చారని ఆయన నొక్కి చెప్పారు.నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ మరియు సేవలను అందించడానికి బ్లాక్, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో వారి ప్రాథమిక, తృతీయ మరియు ప్రత్యేక ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి రాష్ట్రాలకు ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుందని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు.

రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను పెంపొందించడానికి వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు మరియు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు చేపట్టిన ఆదర్శప్రాయమైన పద్ధతులను ప్రధానమంత్రి సమీక్షించారు. ఈ చొరవలకు వాటి వ్యూహాత్మక ప్రాముఖ్యత మరియు రక్షణ పర్యావరణ వ్యవస్థ అంతటా ఆవిష్కరణలను ప్రోత్సహించే సామర్థ్యం ఉన్నాయని ఆయన ప్రశంసించారు.

వాటి విస్తృత ఔచిత్యాన్ని నొక్కి చెబుతూ, స్వదేశీ సామర్థ్యాలతో అమలు చేయబడిన ఆపరేషన్ సిందూర్ విజయం, భారతదేశం రక్షణ రంగంలో స్వావలంబనను ముందుకు తీసుకెళ్తున్నదానికి శక్తివంతమైన నిదర్శనంగా ప్రధానమంత్రి పేర్కొన్నారు.రాష్ట్రాలు పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు రక్షణ రంగంలో ఆత్మనిర్భరతకు దోహదపడే అవకాశాన్ని ఎలా ఉపయోగించుకోవచ్చో కూడా ప్రధానమంత్రి హైలైట్ చేశారు.

## చరిత్ర సృష్టించిన శుభాంశు శుక్లా

**ఐఎస్ఎస్కు వెళ్లిన తొలి భారతీయుడిగా రికార్డు**




న్యూఢిల్లీ : భారత అంతరిక్ష చరిత్రలో వ్యోమగామి శుభాంశు శుక్లా సరికొత్త రికార్డ్ సృష్టించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా రికార్డులకెక్కారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో డ్రాగన్ వ్యోమనౌక అనుసంధానమయ్యే డాకింగ్ ఘట్టం విజయవంతమైంది. దీంతో శుభాంశు శుక్లా తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ అభినందనలు తెలిపారు.బుధవారం మధ్యాహ్నం 12 గంటలా ఒక నిమిషానికి ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ అంతరిక్ష ప్రయోగం కేంద్రం నుంచి నింగిలోకి దూసుకెళ్లిన డ్రాగన్ వ్యోమనౌక 28గంటలు ప్రయాణించి ఐఎస్ఎస్కు చేరుకుంది. యాక్సియం-4 మిషన్కు సంబంధించిన డాకింగ్ ప్రక్రియ పూర్తయినప్పటికీ నలుగురు వ్యోమగాములు వెంటనే ఐఎస్ఎస్లోకి ప్రవేశించలేదు. కొద్దిసేపు డ్రాగన్ వ్యోమనౌకలో తనిఖీలు, సర్దుబాట్లు చేశారు. ఐఎస్ఎస్, డ్రాగన్ వ్యోమనౌకలో పీడనం ఒకేతీరులో ఉండేలా వ్యోమగాములు చేశారు. లీకేజీలేమైనా ఉన్నాయా అని పరిశీలించారు. ఆ తర్వాతే శుభాంశు బృందం అంతర్జాతీయ అంతరికక్ష ఐఎస్ఎస్లోకి ప్రవేశించింది.భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతోసహా నలుగురు వ్యోమగాములు వెళ్లిన డ్రాగన్ వ్యోమనౌక ఐఎస్ఎస్తో అనుసంధానం డాకింగ్ చాలా సంక్లిష్ట, సున్నిత ఆపరేషన్. ఇందుకోసం డ్రాగన్ వ్యోమనౌక తన వేగాన్ని, స్థితిని అత్యంత కచ్చితత్వంతో అంతరిక్ష కేంద్రంతో సమన్వయం చేసుకుంది. లెక్కల్లో ఎక్కడ తేడా వచ్చినా ప్రమాదం పొంచి ఉంటుంది. అందువల్ల డ్రాగన్ వ్యోమనౌక చాలా నెమ్మదిగా దగ్గరైంది. ఈ క్రమంలో స్వల్పస్థాయి సర్దుబాట్లనూ అత్యంత కచ్చితత్వంతో చేసుకుంది. అంతిమంగా అది ఐఎస్ఎస్కు చెందిన హార్మనీ మాడ్యూల్తో అనుసంధామైంది.భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 14రోజులపాటు గడపనుంది. వారు దాదాపు 60 ప్రయోగాలు చేస్తారు. అందులో హ్యూమన్ ఫిజియాలజీ, న్యూట్రిషన్, సీడ్ జెర్మినేషన్లలో మైక్రో గ్రావిటీ పరిశోధనలున్నాయి. ప్రధాని మోదీతో సంభాషించటంసహా అంతరిక్షం నుంచే శుక్లా పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యోమగాములు 14 రోజులపాటు స్థానికంగా లభించే ఆహారాన్నే తీసుకోనున్నారు.అయితే అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న ముందు శుభాంశు, లైవ్ కాల్లో మాట్లాడారు. ఈ ప్రయాణం చాలా అద్భుతంగా ఉందని తెలిపారు. భారరహిత స్థితిలో ఎలా నడవాలో చిన్నపిల్లాడిలా నేర్చుకుంటున్నానని అన్నారు. ఇక్కడున్న ప్రతీ క్షణాన్ని ఆస్వాదిస్తున్నాని చెప్పారు. తన భుజంపై మువ్వన్నెల పతాకం ఉందని, అది చూస్తున్నప్పుడు తాను ఒంటరి కానని, కోట్లాది మంది భారతీయులు తోడుగా ఉన్నారనే భావన కలుగుతుందని చెప్పారు. అక్కడి కాసేపటికే డాకింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అంతరిక్ష కేంద్రంలోకి అడుగుపెట్టారు.

## పార్లమెంట్ కన్నా రాజ్యాంగమే అత్యున్నతమైనది

- నాకు ఆర్కిటెక్ట్ కావాలని ఉండేది
- మా నాన్న కోరికను నెరవేర్చేందుకే న్యాయవాది అయ్యాను సీజేఐ జస్టిస్ గవాయ్




న్యూఢిల్లీ : దేశంలో పార్లమెంటే సుప్రీం అని చాలామంది భావిస్తుంటారని, కానీ తన దృష్టిలో మాత్రం రాజ్యాంగమే అత్యునతమైనదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. రాజ్యాంగం పరిధిలోనే భారత ప్రజాస్వామిక వ్యవస్థకు చెందిన శాసన, న్యాయ, కార్యనిర్వాహక శాఖలు పనిచేస్తాయన్నారు. రాజ్యాంగంలో సవరణలు చేసే అధికారం పార్లమెంటుకు ఉన్నప్పటికీ, దాని మౌలిక స్వరూపాన్ని పార్లమెంటు మార్చలేదని చెప్పారు. గతంలో ఈమేరకు సుప్రీంకోర్టు ఒక తీర్పు ఇచ్చిన విషయాన్ని సీజేఐ గుర్తు చేశారు. గత నెలలోనే భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన సీజేఐ గవాయ్ను మహారాష్ట్రలోని అమ్రావతి బార్ అసోసియేషన్ సత్కరించింది.

ఈ కార్యక్రమంలో సీజేఐ బీఆర్ గవాయ్ ప్రసంగిస్తూ న్యాయమూర్తుల పనితీరు, తన లా కెరీర్తో ముడిపడిన పలు కీలక విషయాలను వివరించారు. అధికారంతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయనే విషయాన్ని జడ్జీలు గుర్తుంచుకోవాలని సీజేఐ అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులను వెలువరించినంత మాత్రాన ఒక జడ్జీ స్వతంత్రుడు కాలేడని ఆయన చెప్పారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు, సూత్రాలను కాపాడాల్సిన బాధ్యత న్యాయమూర్తులపైనే ఉంటుందన్నారు. ప్రజలు ఏమనుకుంటారు అనే దాని ఆధారంగా జడ్జీలు తీర్పులను ఇవ్వకూడదన్నారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల భావనకు అనుగుణంగా స్వతంత్రంగా తీర్పులను వెలువరించాలని జడ్జీలకు సీజేఐ బీఆర్ గవాయ్ సూచించారు. తాను ఇప్పటివరకు ఇచ్చిన తీర్పులన్నీ ఇదే కోణంలో ఉంటాయన్నారు. ప్రజలపై బుల్డోజర్ చర్యలకు వ్యతిరేకంగా తాను తీర్పు ఇచ్చానని, నిలువ నీడ పొందే ప్రజా హక్కునే పరమావధిగా పరిగణించానని సీజేఐ తెలిపారు.

**'నాన్న కోరికను నెరవేర్చినందుకు గర్వంగా ఉంది'**

బాల్యంలో తాను ఆర్కిటెక్ట్ కావాలని అనుకునేవాడినని, కానీ న్యాయవాది కావాలని తన తండ్రి దాదాసాహెబ్ గవాయ్ కోరుకునే వారని గుర్తు చేసుకున్నారు. తన తండ్రి దాదాసాహెబ్ గవాయ్ కూడా న్యాయవాది కావాలని భావించారని, అయితే అప్పట్లో స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన అరెస్టయ్యారని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ చెప్పారు. లాయర్ కావాలనే తన తండ్రి కోరికను నెరవేర్చినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తన తల్లి కూడా ఉండటం సంతోషాన్ని కలిగిస్తోందని, అయితే తాతగారిని చాలా మిస్ అవుతున్నానని ఆయన తెలిపారు. తన పరిచయస్తులు, స్నేహితులు, ఉపాధ్యాయులను ఈ హాలులో చూస్తుంటే ఆనందంతో ఉప్పొంగుతున్నానని సీజేఐ పేర్కొన్నారు.

**నాన్న మాట విన్నందుకు సంతోషంగా ఉన్నాను**

"2001లో నాకు న్యాయమూర్తి అయ్యే అవకాశం వచ్చింది. ఆ సమయంలో మా నాన్న నాతో ముఖ్యమైన విషయాన్ని చెప్పారు. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తే చాలా డబ్బు సంపాదించొచ్చు. కానీ న్యాయమూర్తి అయితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక లక్ష్యాన్ని సాకారం చేయొచ్చని మా నాన్న అన్నారు. నాన్న మాటల ప్రకారం నడుచుకోవడం వల్ల నేను సంతోషంగా ఉన్నాను" అని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

**అప్పట్లో అలాంటి వాళ్లు లా కోర్సులో చేరేవారు'**

"నేను లా చేసిన సమయంలో న్యాయ విద్య నేటిలా ఉండేది కాదు. కెరీర్పై క్లారిటీ లేని చాలామంది అప్పట్లో లా కోర్సులో చేరేవారు. ఆ రోజుల్లో నాతో పాటు లా చేసిన స్నేహితులు ఎప్పుడో ఒకసారి క్లాసులకు హాజరయ్యేవారు. వాళ్లంతా నాకు గుర్తున్నారు. కెరీర్లో నాకు గైడెన్స్ ఇచ్చిన వారిని, సన్నిహితులను మర్చిపోలేను. వాళ్లందరి సహకారం వల్లే నా లా కెరీర్ 40 సంవత్సరాలను పూర్తి చేసుకుంది. 18 సంవత్సరాలు న్యాయవాదిగా, 22 సంవత్సరాలు న్యాయమూర్తిగా సేవలు అందించాను" అని సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు.

**సీజేఐ తల్లి కమల్ గవాయ్కు సన్మానం**

అమ్రావతిలోని పోటే కళాశాలలో ఉన్న గ్రాండ్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి జస్టిస్ నితిన్ సాంబ్రే అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దేశ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ, బాంబే హైకోర్టు నాగ్పూర్ బెంచ్కు చెందిన జస్టిస్ ప్రవీణ్ పాటిల్, జస్టిస్ అనిల్ కిలోర్ తదితరులు పాల్గొన్నారు. అమ్రావతి జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అడ్వకేట్ సునీల్ దేశ్ముఖ్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సీజేఐ బీఆర్ గవాయ్ తల్లి కమల్ గవాయ్ను సత్కరించారు. సీజేఐ బీఆర్ గవాయ్తో పాటు ఆయన సతీమణి డాక్టర్ తేజస్వినిని కూడా సత్కరించారు.

## గవర్నర్‌ను కలిసిన వైయస్ఆర్‌సీపీ ప్రతినిధిబృందం

- వైయస్ జగన్ భద్రత విషయంలో ప్రభుత్వ కుట్రలపై ఫిర్యాదు
- జెడ్‌ప్లస్ కేటగిరి ఉన్న జగన్‌కు కనీస భద్రత కల్పించడం లేదని వివరించిన నేతలు
- అక్రమ కేసులతో కూటమి ప్రభుత్వ అరాచక పాలనను గవర్నర్ దృష్టికి తెచ్చిన నేతలు
- రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని గవర్నర్‌కు విజ్ఞప్తి



విజయవాడ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలన, అప్రజాస్వామిక విధానాలు, కక్షసాధింపులో భాగంగా అక్రమ కేసుల బనాయింపు, ప్రతిపక్ష నేత వైయస్ జగన్కు భద్రత కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనంపై విజయవాడ రాజ్భవన్లో వైయస్ఆర్సీపీ ప్రతినిధి బృందం గవర్నర్ను కలిసి ఫిర్యాదు చేసింది. శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, అంబటి రాంబాబు, కారుమూరి నాగేశ్వరరావు, మేరుగు నాగార్జున, పేర్ని వెంకట్రామయ్య, ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యేలు తాటిపర్తి చంద్రశేఖర్, బూసినె విరూపాక్షి, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, మొండితోక అరుణ్కుమార్, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైయస్ఆర్సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ తదితరులు గవర్నర్ను కలిసి, రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలపై, ప్రభుత్వం చట్ట విరుద్దంగా వ్యవహరిస్తున్న తీరుపై ఆయనకు వివరించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని గవర్నర్కు విజ్ఞప్తి చేశారు.

అనంతరం రాజ్భవన్ బయట శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ...చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని చేస్తున్న అఘాయిత్యాలు, మాజీ సీఎం వైయస్ జగన్కు కల్పించాల్సిన భద్రతను విస్మరించడం, ఆయన పర్యటనల సందర్భంగా అక్రమ కేసులను బనాయిస్తున్న విధానాలపై గవర్నర్ గారి దృష్టికి తీసుకువెళ్ళాం. ఇవి అప్రజాస్వామికం, గతంలో ఎవరూ ఇటువంటి చర్యలకు పాల్పడలేదు, కూటమి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్న వైనంపై గవర్నర్కు వివరించాం. ఇటీవల సత్తెనపల్లిలో జరిగిన వైయస్ జగన్ పర్యటన సందర్భంగా ఒక వాహనం ఢీ కొని సింగయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ దుర్ఘటనపై సాక్షాత్తు పల్నాడు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ ప్రమాదానికి వైయస్ జగన్కు చెందిన కాన్వాయి వాహనాలు కారణం కాదు, వేరే ప్రైవేటు వాహనం ఢీ కొట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని చాలా స్పష్టంగా ప్రకటించారు. ఈ ప్రమాదంలో సింగయ్య గాయపడటంతో పోలీసులే అతడిని ఆసుపత్రిలో చేర్పించడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటన జరిగిన మూడు రోజుల తరువాత హటాత్తుగా పోలీసుల తీరు మారింది. ఈ సంఘటన వైయస్ జగన్ ప్రయాణించిన కారు ఢీకొనడం వల్లే జరిగిందటూ, ఎప్పుడూ చరిత్రలో జరగని విధంగా కారులో ప్రయాణిస్తున్న వారిపైన కూడా కేసులు నమోదు చేశారు. ఆ కారును కూడా సీజ్ చేసి తీసుకువెళ్ళారు. ఈ ప్రభుత్వం ఎటువంటి అరాచకంకు పాల్పడుతుందో దీని ద్వారా రాష్ట్రప్రజలందరికీ అర్థమవుతోంది. ఏదో ఒక విధంగా వైయస్ఆర్సీపీ నేతలను భయపెట్టాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఉంది.

అరచేతిని అడ్డం పెట్టి సూర్యుడిని అడ్డుకోవాలని చూడటం వారి అవివేకం. వైయస్ జగన్ దేశంలోనే అత్యంత ప్రజాధరణ కలిగిన నాయకుడు, ఆయన పర్యటనకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ఆయన ఎక్కడకు వెళ్ళినా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారనే సమాచారం, ఇంటెలిజెన్స్ రిపోర్టు ప్రభుత్వం వద్ద లేవా? ఎందకు దానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయడం లేదని ప్రశ్నిస్తున్నాం. పైగా జరిగిన ప్రతి దానిని వక్రీకరిస్తూ మాపైనే ఎదురుదాడి చేస్తున్నారు. సత్తెనపల్లి సంఘటనపై మీకు మానవత్వం లేదా అని టీడీపీ నేతలు ప్రశ్నించడం చూస్తుంటే, ఇంతకంటే ఎదురుదాడి ఉంటుందా అనిపిస్తోంది. వైయస్ జగన్ పర్యటన సందర్భంగా ఆయన కాన్వాయి చుట్టూ వందల మంది ప్రజలు ఉన్నారు. ఆయనకు పోలీస్ భద్రత ఇచ్చామని చెబుతుంటే, అంత మంది ఆయన ప్రయాణిస్తున్న కారుకు అత్యంత సమీపంలోకి ఎలా వస్తున్నారు? సింగయ్య నిజంగానే వైయస్ జగన్ వాహనం కింద పడితే ఆ కారుకు ముందు ఉండాల్సిన పోలీస్ ఎస్కార్ట్ వాహనాలు, దానిలోని పోలీసులు, రోప్ పార్టీ ఎందుకు చూడలేదు? ఈ ఘటనపై జిల్లా ఎస్పీ ఏ సమాచారం ప్రకారం మొదట వివరాలను వెల్లడించారు? ఈ కుట్రనే గవర్నర్ గారి దృష్టికి తీసుకువచ్చామని బొత్స సత్యనారాయణ అన్నారు.

## మొస్సాద్ ఏజెంట్లు అణు కేంద్రాలకు వెళ్లారు

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి**



వాషింగ్టన్ ఇరాన్ అణుకేంద్రాలపై తాము దాడి చేసిన తర్వాత ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్కు చెందిన ఏజెంట్లు అక్కడికి వెళ్లి పరిశీలించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. అగ్ర రాజ్య దాడుల్లో ఇరాన్కు ఊహించినంత నష్టం జరగలేదంటూ.. పెంటగాన్ను ఉటంకిస్తూ కథనాలు వెలువడిన నేపథ్యంలో ఆయన ఈవిధంగా స్పందించారు.

**ఇరాన్ అణుకేంద్రాలు ధ్వంసం కాలేదా!**

ట్రంప్ నాటో సదస్సులో మాట్లాడుతూ "మీకు తెలుసా వాళ్ల (ఇజ్రాయెల్) మనుషులు అక్కడికి వెళ్లి పరిశీలించి పూర్తిగా ధ్వంసమైనట్లు తెలిపారు. ఇప్పుడు ఇజ్రాయెల్ దానిపై ఓ నివేదిక తయారుచేస్తోంది. పూర్తిగా ధ్వంసమైందని వారు చెప్పడంతోపాటు.. నేను కూడా నమ్ముతున్నాను. ఏదీ మిగిలే అవకాశం లేదు" అని ఫోర్డో కేంద్రం గురించి పేర్కొన్నారు.


**ఆ కేంద్రాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి: సీఐఏ**

ఇరాన్లోని అణు కేంద్రాలు అమెరికా దాడిలో తీవ్రంగా దెబ్బతిన్నాయని సీఐఏ కూడా ధ్రువీకరించింది. ఈమేరకు దాని డైరెక్టర్ జాన్ రాట్క్లిఫ్ ప్రెస్నోట్ విడుదల చేశారు. అక్కడి కేంద్రాలు ధ్వంసం కావడం వల్ల చాలాకాలం వరకు అవి కోలుకొనే పరిస్థితి లేదన్నారు. వీటి పునర్ నిర్మాణానికి కొన్నేళ్ల సమయం పడుతుందన్నారు.

"ఇటీవల జరిగిన దాడుల్లో ఇరాన్ అణు కార్యక్రమం తీవ్రంగా దెబ్బతిన్నట్లు నమ్మకమైన ఇంటెలిజెన్స్ విభాగం ఒకటి వెల్లడించింది. మరిన్ని వివరాలను మేం సేకరించి పాలకులకు అందిస్తాం. దీంతోపాటు అమెరికా ప్రజలకు కూడా తెలియజేస్తాం. జాతీయ ప్రాధాన్యం ఉన్న అంశం కావడంతో పూర్తిగా పారదర్శకంగా వ్యవహరిస్తాం" అని సీఐఏ పేర్కొంది. మరోవైపు నిన్న ఇరాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ కూడా అణుకేంద్రాలు దెబ్బతిన్న విషయాన్ని అంగీకరించారు. కాకపోతే.. పూర్తి వివరాలను వెల్లడించేందుకు నిరాకరించారు. అమెరికాతో పాటు ఇజ్రాయెల్ కూడా పదేపదే దాడులు చేయడంతో తీవ్రంగా విధ్వంసం జరిగిందన్నారు. మరోవైపు న్యూయార్క్టైమ్స్, సీఎన్ఎన్ మాత్రం పెంటగాన్ నివేదికను ఉటంకిస్తూ.. అమెరికా దాడులు ఇరాన్ అణుకేంద్రాలపై పెద్దగా ప్రభావం చూపలేదని పేర్కొన్నాయి. దీనికితోడు టెహ్రాన్ మరికొన్ని నెలల్లోనే పూర్తిస్థాయిలో యురేనియం శుద్ధి చేపట్టే అవకాశం ఉందని వెల్లడించాయి.

## పహల్గాం ప్రస్తావన లేకుండా ఎస్‌సిఓ పత్రం

- చైనా సదస్సులో సంతకం చేయని భారత రక్షణశాఖ మంత్రి
- కొన్ని దేశాలకు సీమాంతర ఉగ్రవాదం ఒక పాలసీ
- పాక్‌పై రాజ్‌నాథ్ సింగ్ నిప్పులు



బీజింగ్ : చైనా పర్యటనలో ఉన్న భారత రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ . షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి, సీమాంతర ఉగ్రవాదం గురించి ఆయన కీలక ప్రసంగం చేశారు. సమావేశం అనంతరం దీనిపై జాయింట్ డాక్యుమెంట్ను సిద్ధం చేశారు. అయితే, అందులో పహల్గాం ప్రస్తావన లేకపోవడంతో ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్నాథ్ నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటనను రద్దు చేయాల్సి వచ్చింది.

చైనాలోని క్వింగ్డావోలో షాంఘై సహకార సంస్థ సభ్య దేశాల రక్షణ మంత్రిత్వస్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో భారత్, చైనా, పాకిస్థాన్తో పాటు 10 సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం రూపొందించిన జాయింట్ డాక్యుమెంట్.. ఉగ్రవాదంపై భారత కఠిన వైఖరిని సుస్పష్టంగా ప్రతిబింబించలేకపోయింది. అంతేగాక, ఈ ఏడాది ఏప్రిల్లో జమ్మూకశ్మీర్లో చోటుచేసుకున్న పహల్గాం ఉగ్రదాడి ఘటనను అందులో ప్రస్తావించలేదు. అదే సమయంలో బలోచిస్థాన్ అంశాన్ని చేర్చి భారత్ను నిందించే ప్రయత్నం జరిగింది.

దీంతో ఉగ్రవాదంపై భారత వైఖరిని నీరుగార్చేలా ఉన్న ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్నాథ్ సింగ్ నిరాకరించారు. ఉగ్రవాద అంశంపై సదస్సులో భిన్నాభిప్రాయాలు రావడంతో సమావేశం అనంతరం రక్షణ మంత్రుల సంయుక్త ప్రకటనను ఆర్గనైజేషన్ రద్దు చేసింది. పాకిస్థాన్ వల్లే ఈ జాయింట్ డాక్యుమెంట్ నుంచి పహల్గాం ప్రస్తావనను మినహాయించి ఉంటారనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఈ సదస్సుకు చైనా అధ్యక్షత వహిస్తోంది. అంతకుముందు ఈ సదస్సులో రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు సీమాంతర ఉగ్రవాద విధానాన్ని సాధనంగా వాడుకుంటున్నాయని పరోక్షంగా దాయాదిని దుయ్యబట్టారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను పెంచి పోషించే దేశాలు అందుకుతగ్గ పరిణామాలు ఎదుర్కోక తప్పవన్నారు.

పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ రక్షణమంత్రులు ఎదురుపడటం ఇదే తొలిసారి. అయితే, ఈ సదస్సులో వీరిద్దరి మధ్య ఎలాంటి పలకరింపులు జరగలేదని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇక, 2020లో గల్వార్ ఘర్షణ తర్వాత నుంచి భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ ఆర్గనైజేషన్లో బెలారస్, చైనా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, పాకిస్థాన్, రష్యా, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి.

## సోషల్ మీడియా ఖాతా వివరాలివ్వకుంటే వీసాకు నో

**ఎఫ్, ఎం, జె నాన్‌ఇమిగ్రెంట్ వీసాలకు కొత్త రూల్..**

వాషింగ్టన్ : వీసా దరఖాస్తుదారులు కొన్ని రకాల సమాచారాలను దాచిపెడితే మాత్రం వారి అప్లికేషన్ను కచ్చితంగా తిరస్కరిస్తామని అమెరికా దౌత్య కార్యాలయం వెల్లడించింది. ముఖ్యంగా సోషల్ మీడియా సమాచారం విషయంలో దీనిని కఠినంగా అమలుచేయనున్నట్లు పేర్కొంది. అంతేకాదు.. ఆ తర్వాత అప్లై చేసుకోన్నా వీసా వచ్చే అవకాశం లేదని తేల్చి చెప్పింది. ఈమేరకు ఎక్స్లో పోస్టు పెట్టింది.

డీఎస్-160 వీసా అప్లికేషన్లో అభ్యర్థులు గత ఐదేళ్ల నుంచి వినియోగిస్తున్న సోషల్ మీడియా 'యూజర్నేమ్'లు, హ్యాండిల్స్ను కచ్చితంగా వెల్లడించాల్సిందేనని ఆ పోస్టులో సూచించింది. ఆ దరఖాస్తులో ఉన్న సమాచారం పూర్తిగా వాస్తవం.. సరైనదే అని సంతకానికి ముందే అభ్యర్థి ధ్రువీకరించాల్సి ఉంటుంది.

ఇటీవల అమెరికా విదేశాంగశాఖ వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా వెట్టింగ్ను కఠినం చేయడంతో ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఫేస్బుక్, యూట్యూబ్, లింక్డ్ఇన్, ఎక్స్ సహా ఇతర వేదికలపై ఉన్న ఐడీలను అప్లికేషన్లో వెల్లడించి తీరాల్సిందే.

అమెరికాకు చెందిన ఎఫ్, ఎం, జె కేటగిరీ వీసాలకు దరఖాస్తు చేసుకొనేవారికి నిబంధనలు మారాయి. స్టూడెంట్స్, ఎక్స్ఛేంజీ విజిటర్స్ నాన్ ఇమిగ్రెంట్స్ వీసాలకు అప్లై చేసుకొనేవారు కచ్చితంగా తమ సామాజిక మాధ్యమ ఖాతాలను పబ్లిక్ చేయాల్సిందే. ఈ నిబంధన తక్షణమే అమల్లోకి వచ్చినట్లు వెల్లడించింది. దీంతో దరఖాస్తుదారులు తమ ప్రైవసీ సెట్టింగ్స్ను మార్చుకోవాలని పేర్కొంది. అమెరికా చట్టాల ప్రకారం సోషల్ మీడియా వెట్టింగ్ తప్పనిసరి అని వెల్లడించింది.ఎఫ్, ఎం, జె వీసాలు సాధారణంగా నాన్ ఇమిగ్రెంట్ శ్రేణిలోకి వస్తాయి. విదేశీ విద్యార్థులు అమెరికాలో చదువుకోవడానికి, ఎక్స్ఛేంజీ విజిటర్స్ ప్రోగ్రాముల్లో పాల్గొనడానికి జారీ చేస్తారు. వీటిల్లో కూడా ఎఫ్ వీసా అకాడమీల్లో చదవాలనుకొన్న వారికి, ఎం వీసా ఒకేషనల్ స్టూడెంట్స్కు, జె వీసా ఎక్స్ఛేంజీ విజిటర్స్, రీసెర్చర్లు, స్కాలర్లు, ఇంటర్న్లకు జారీ చేస్తారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న కఠినమైన విధానాలతో గందరగోళంలో ఉన్న విదేశీ విద్యార్థులకు తాజాగా 'సోషల్ మీడియా వెట్టింగ్' దిగులు పట్టుకొంది. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అన్నది అంచనా వేయడం కోసం వారి ఆన్లైన్ యాక్టివిటీని తమకున్న అన్ని అవకాశాలను ఉపయోగించుకొని అధికారులు నిశితంగా తనిఖీ చేయనున్నారు.దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరుచేస్తారు. ఈ మేరకు అమెరికా సన్నాహాలు చేపట్టింది.





# బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి

**బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైకోర్టు మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఇచ్చినటువంటి తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి సూచన చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు ప్రభుత్వానికి సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో కులగణన చేసి అసెంబ్లీ ,మండలి లో ఈ బిల్లును పాస్ చేసి గవర్నర్ ఆమోదంతో రాష్ట్రపతికి పంపించడం జరిగింది.. అందువల్ల తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అపాయింట్మెంట్ తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ఆ బిల్లులు వచ్చే సెషన్ లో ఆమోదించేవిధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అదేవిధంగా బిజెపి ప్రభుత్వం గతంలో ఆగమేఘాల మీద ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చింది. ఆ తర్వాతనే రాష్ట్రప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించి ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని చెప్పి కోరుతూ ఉన్నాం. లేనట్లయితే బీసీ సంఘాలు కార్యాచరణ ప్రకటించి బుద్ధి చెప్తారని బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు హెచ్చరించారు.




# 29న పసుపు బోర్డు ఏర్పాటు

**● ప్రారంభానికి రానున్న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ● నిజామాబాద్ రైతు ఉద్యమాలకు కేంద్రంగా నిలిచింది ● రైతులు ఆకాంక్షల మేరకే నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు ● నిజామాబాద్ వ్యక్తిని పసుపు బోర్డు చైర్మన్ గా నియమించాం కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారత హెూంశాఖ మంత్రివర్యులు అమిత్ షా జూన్ 29న నిజామాబాద్ పట్టణానికి రానున్నారనీ కేంద్ర బొగ్గు గల శాఖ మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి తెలిపారు. గురువారం నిజామాబాద్ జిల్లా పసుపు బోర్డు కార్యాలయ సందర్శన సందర్భంగా కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పసుపు పండించే రైతుల ఆకాంక్ష మేరకు పసుపు బోర్డు కోసం ఎంతోకాలంగా పోరాటాలు కొనసాగాయి..పలు రాజకీయ పార్టీలు పసుపు రైతులకు పలు హామీలు ఇచ్చినా, అమలు జరగలేదు.
ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ప్రకటించారు. దేశవ్యాప్తంగా పసుపు బోర్డు కార్యకలాపాలకు కేంద్రంగా నిజామాబాద్లో నేషనల్ హెడ్క్వార్టర్స్ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటం గొప్ప విషయం.మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలతో పాటు మరికొన్ని రాష్ట్రాలూ తమ రాష్ట్రాల్లోనే నేషనల్ హెడ్క్వార్టర్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరినప్పటికీ నిజామాబాద్కు మంజూరు చేసింది. నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ఏర్పాటు చేయడం ప్రధాని నరేంద్ర మోదీ తరఫున రైతులకు అందించిన బహుమతి. జాతీయ పసుపు బోర్డు చైర్మన్గా నిజామాబాద్కు చెందిన రైతుబిడ్డను నియమించడం అభినందనీయం. జూన్ 29న హెూంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభమవుతుంది. ఆ తర్వాత బోర్డు లోగోను ఆవిష్కరిస్తారు. అనంతరం రైతు సభలో ఆయన ప్రసంగిస్తారు. నిజామాబాద్ జిల్లా అనేక సంవత్సరాలుగా రైతు ఉద్యమాలకు కేంద్రబిందువుగా నిలిచింది. ఇది రైతు చైతన్యానికి ప్రతీకగా మారింది.గ్రామగ్రామాన రాజకీయాలకు అతీతంగా రైతులు సంఘాలుగా ఏర్పడి తమ సమస్యలపై పోరాడుతున్నారు. స్థానిక నాయకులు, ఎంపీల కోరిక మేరకు కేంద్రం జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్లో ఏర్పాటు చేయడం ఈ ప్రాంత రైతులకు గర్వకారణం. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ రావాలని ఆహ్వానిస్తున్నాం అని తెలిపారు. హిందూ సమాజంలో పసుపు పవిత్రతకు ప్రతీకగా నిలిచింది. వేదకాలం నుంచే శుభకార్యాలలోను, శాస్త్రీయ పద్ధతుల్లోను, ఆరోగ్య సంబంధిత అనేక అంశాలలోను పసుపు వినియోగంలో ఉంది. పసుపు పండించే రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ప్రకటించిన ఉద్దేశ్యం అని అన్నారు.ఈ బోర్డు ద్వారా ప్రతి రైతుకు ప్రయోజనం కలగాలన్న దృష్టితో, రైతులంతా సమన్వయపూరితంగా కార్యాచరణను రూపొందించుకోవాలి. బోర్డు ప్రారంభం అనంతరం కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అమిత్ షాతో పాటు ఇతర మంత్రులు, అధికారులతో కలిసి తదుపరి కార్యాచరణపై చర్చలు జరపనున్నారు. పసుపు ధరలు పెరిగేలా, వ్యాల్యూ యాడెడ్ ఉత్పత్తుల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా చర్యలు తీసుకుంటాం. అంతర్జాతీయ స్థాయిలో భారత్కు గౌరవం పెరగాలన్నదే ఉద్దేశ్యం. నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుచేయడం ప్రధాని మోదీ పాలనలో తెలంగాణ రాష్ట్రానికి లభించిన ఒక అద్భుత బహుమతి అని ప్రకటించారు. డి. శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. వారి జీవితంలో చివరి దశలో బిజెపి కి దగ్గరయ్యారు. డి.శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి జూన్ 29న జరగనుంది. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ ధర్మపురి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాలంటూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ని అభ్యర్థించారు. అమిత్ షా ఈ అభ్యర్థనను పెద్ద మనసుతో అంగీకరించారు.జూన్ 29న రైతు సభకు వెళ్లే క్రమంలో డి.శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది.



## బోనాల జాతర షురూ

# ఐక్యత, సంస్కృతికి ప్రతీకగా తెలంగాణ బోనాలు

**● అంబరాన్ని అంటిన బోనాల సంబరాలు ● తొలి బోనాన్ని, పట్టు వస్త్రాలను సమర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ● అబ్బురపరిచిన పోతురాజు విన్యాసాలు ● భక్తిశ్రద్ధలతో వేల సంఖ్యలో అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు ● తొలి బోనంతో ఆషాడ బోనాలు ప్రారంభం ● ప్రభుత్వ ఏర్పాట్లు బేష్ అంటున్న భక్తులు**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అమ్మవారి ఆశీర్వాదాలు తెలంగాణ పై ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో పైనించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శ్రీ శ్రీ శ్రీ జగదాంబ మహంకాళి గోల్కొండ బోనాల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ గోల్కొండ జగదాంబ అమ్మవారి అనుగ్రహం మనపై ఉండాలని, కొన్ని వందల సంవత్సరాల నుండి జంట నగరాల్లో వైభవ వేతంగా బోనాల సాంప్రదాయం కొనసాగుతుందని గోల్కొండ జగదాంబ అమ్మవారు చాలా మహిమగల తల్లి అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ జంట నగరాల్లో నిర్వహించే బోనాల నిర్వహణకు రూ. 20 కోట్ల రూపాయలు ముందుగానే అందజేశారని అన్నారు. జగదాంబ అమ్మవారి ఆశీస్సులు ప్రభుత్వంపై ఉండాలని అలాగే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

**గోల్కొండ బోనాలకు ఎంతో ప్రాముఖ్యతః మంత్రి పొన్నం**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గోల్కొండ బోనాలకు ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత చరిత్ర ఉందని అన్నారు. జంట నగరాల్లో దారులన్నీ గోల్కొండ వైపై ఉన్నాయని ప్రజలు భక్తులు తండోపతండాలుగా వస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అలాగే భక్తులు, ప్రజలకు పోలీసులు అలాగే అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర నలుమూలల నుండి బోనాల పండుగ ప్రాముఖ్యత పట్ల హైదరాబాద్ మహానగరానికి ప్రజలు, భక్తులు తరలివస్తున్నారని అన్నారు. తెలంగాణ బోనాలు సంస్కృతి,ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతం కంటే మెరుగ్గా అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు అందించిందని సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

**సాంప్రదాయరీతిలో అమ్మవారికి తొలిబోనంః మంత్రి కొండా సురేఖ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆషాడ మాసంలో సంప్రదారీతిలో గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అలాగే ప్రభుత్వం ఈ బోనాల నిర్వహణకు ఎంత ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. అమ్మవారికి సమర్పించే బోనాలలో భక్తులకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండాచూడాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. నెలరోజుల పాటు బోనాల నిర్వహణ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ఎక్కడ కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాటు చేయడం జరిగిందని, బోనాలు, ఇతర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. తదుపరి స్పీకర్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు తొలి బోనం ఎత్తుకొని పట్టు వస్త్రాలతో అమ్మవారి ఊరేగింపులో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సందర్భంగా సమర్పించారు.
ఈ సభా కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, కమిషనర్ వెంకట్రావు, హైదరాబాద్ సిపి సివి ఆనంద్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు, ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిబాబు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

# స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు

**● జనాభా లెక్కలు ఉంటే 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది ● వీటి పెంపులో 50 శాతం సీలింగ్కు అడ్డు లేదు ● రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవు ● త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరపాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. గురువారం హైదరాబాద్లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు ఉందని స్పష్టం చేశారు. సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటి పెంపులో 50 శాతం సీలింగ్కు అడ్డు లేదన్నారు. ఆ క్రమంలో రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవని తెలిపారు. త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు ఒకే చెప్పాయని గుర్తు చేశారు. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టాల్సిన అవసరం అయితే లేదన్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచ్లతోపాటు.. అన్ని ఎన్నికలకు ఇది అప్లై అవుతాయన్నారు. తెలంగాణ జాగృతి నేత, ఎమ్మెల్సీ కవిత ఇటీవల తనను కలిసి.. కొన్ని సలహాలు అడిగిందన్నారు. ఆ క్రమంలో తాను బీసీల కోసం కొట్లాడుతున్నానని చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ అంశంపై కొట్లాడాల్సింది కేంద్రంతో కాదని.. రాష్ట్ర ప్రభుత్వంతో అని ఆమెకు తాను వివరించానని చెప్పారు. ప్రజా భరోసా కార్యక్రమంలో ఫీజు రియంబర్స్మెంట్ కోసం అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారన్నారు.
ఫీజు చెల్లింపు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో క్లాసులు ఎగ్గొట్టి మరీ విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండు, మూడు విడతలుగా బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు.
సొంత భవనాలు లేని ప్రాంతాల్లో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. స్టడీ సర్కిల్లో విద్యా ప్రమాణాలు సైతం పెంచాలని ప్రభుత్వానికి ఎంపీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# చరిత్ర లేకుండా వర్తమానం, వర్తమానం లేకుండా భవిష్యత్తు ఉండదు

**● కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దొంగే దొంగ అన్నట్టు ఉంది ● కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నారు.. ● అసలు ప్రజాస్వామ్యాన్ని చెరబట్టిందే వీళ్లు. ● డా. బి ఆర్ అంబేద్కర్ గారిని మంత్రివర్గం నుండి వెళ్లగొట్టిన పార్టీ అది ● రాజ్యాంగంను రచించిన మహనీయున్ని ఓడగొట్టిన వారు నెహ్రూ ● ఎస్టీలు, బీసీలు ఒక్కరూ కూడా సీఎం కాలేదు ● రాహుల్ గాంధీ చెప్పేవాటికి, చేసే వాటికి పోలిక లేదు ● ప్రజలను వంచించి గెలిచారు, ఇచ్చిన హామీలు ఎటుపోయాయి ● కాంగ్రెస్ ది ఎప్పుడూ రెండు నాల్కల ధోరణే ● గోల్మాల్ చేయడం ఆ పార్టీ నైజం ● తెలంగాణ పరువుని రేవంత్ తీస్తుంటే, భారత దేశ పరువును రేవంత్ తీస్తున్నాడు ● అప్పుల ఊబి నుండి బయటపడాలంటే బీజేపీ అధికారంలోకి రావాలి. - ఈటల రాజేందర్, ఎంపీ**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఖమ్మంలో ఎమర్జెన్సీ వ్యతిరేకంగా బిజెపి నిర్వహిస్తున్న 'సంవిధాన్ హత్య దినస్' సందర్భంగా ఖమ్మంలో ఎంపీ ఈటల రాజేందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమంలో ఎలా సపోర్ట్ చేసిందో నాకు తెలుసు. ఇక్కడ ఏమీ లేదనుకున్నవాళ్లకు ఎలా సంఘీభావం తెలిపిందో తెలుసు. ఖమ్మం చాలా చైతన్యవంతమైన జిల్లా అని అన్నారు. జూన్ 25, 2025కి ఎమర్జెన్సీ విధించబడి 50 సంవత్సరాలు పూర్తయ్యాయి. ప్రజాస్వామ్యం గొప్పతనం, రాజ్యాంగం గొప్పతనం... ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎలా అవహేళనకు గురయ్యాయో... హక్కుల హననం ఎలా జరిగిందో... ఇప్పటి తరానికి, వచ్చే తరాలకు అర్థం చేయించాల్సిన అవసరం ఉందని బీజేపీ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. చరిత్ర లేకుండా వర్తమానం ఉండదు. వర్తమానం లేకుండా భవిష్యత్తు ఉండదు. ఆ పునాదిపై ఆధారపడే సమాజం ముందుకు పోతుందన్నారు. 50 సంవత్సరాల ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం ఇది. 'దొంగే దొంగ' అన్నట్లు... బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ప్రతిని పట్టుకుని పార్లమెంటుకు వస్తున్నారు. బయట ప్రచారం



చేస్తున్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన, సస్పెండ్ చేసి ప్రజల హక్కులను కాలరాసిన పార్టీ... అన్యాయంగా, అక్రమంగా, దుర్మార్గంగా రాజ్యాంగవాదులను, రాజ్యాంగబద్ధంగా నడుచుకునేవారిని జైళ్లలో పెట్టారు. చిత్రహింసలకు గురైన నాయకులు, మాయమైన మనుషులు ఉన్నారు. కాల్చిచంపబడిన నాయకులు ఉన్నారు. 1975 నుంచి 1977 వరకు పత్రికా స్వేచ్ఛ లేదు... వాక్స్వాతంత్ర్యం లేదు... ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదు... ఎప్పుడు ఎవరిని చంపుతారో, మాయం చేస్తారో, జైలులో పెడతారో తెలియని పరిస్థితి... పత్రికల్లో రాయలేరు... ధర్నాలు చేయలేరు. ఆనాడు ప్రజాస్వామ్యాన్ని చెరబట్టిన కాంగ్రెస్ పార్టీ (కాంగ్రెస్ ఐ) ఈ విషయం తెలుసుకోవాలి.మరి 77 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో 50 సంవత్సరాల పైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇవాళ బీసీలకు రిజర్వేషన్లు కావాలని, జనగణన కావాలని, పేదలకు ఇళ్లు కావాలని చెబుతోంది. ఆ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని అర్థం చేసుకోలేకపోయింది. దాన్ని అమలు చేయలేకపోయారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పగలిగే ధైర్యం ఉందా? ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు. ఆయన స్వయంగా కాంగ్రెస్ కేబినెట్లో మంత్రిగా ఉన్నప్పుడు... ఆయన మేధస్సు, కట్టుబాటు చూడలేక మంత్రివర్గం నుంచి వెళ్లేలా చేసిన కాంగ్రెస్ పార్టీ దేశం అంతరాలు లేని, కులాలు లేని, వైవిధ్యాలు లేని, పేదరికం లేని దేశంగా... అందరూ చదువుకున్నవారై ఉంటారు... అందరికీ కూడు, గూడు అందుతుందని... అందరూ రాజ్యాంగ వెలుగులో సుఖ సంతోషాలతో బతుకుతారని అంబేద్కర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ మాత్రం పదవి కంటే... పార్టీ కంటే... దేశం ముఖ్యమని భావించే పార్టీ. దేశానికి మొట్టమొదట ఓబీసీ ప్రధానమంత్రి వచ్చిన తర్వాత మొట్టమొదట దళిత బిడ్డ కోవింద్ ని రాష్ట్రపతిగా చేసింది. రెండవసారి అవకాశం వచ్చినప్పుడు ఆదివాసీ అడవిబిడ్డ అయిన ద్రౌపది ముర్ము గారిని రాష్ట్రపతిగా చేసింది. ఇది నరేంద్ర మోదీ ఘనత అని అన్నారు.

# అవినీతిపై ఏసీబీ ఫోకస్

**● ఆర్టీఏ కార్యాలయాల్లో సోదాలు ● తెలంగాణ వ్యాప్తంగా కొనసాగుతున్న ఏసీబీ సోదాలు**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణను అవినీతి రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఆర్టీఏ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిపై ఫోకస్ పెట్టిన ఏసీబీ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీఏ కార్యాలయాలపై దాడులు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్లో ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయంతో పాటు తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా ఆర్టీఏ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి బ్రోకర్ల చేతివాటం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల సహకారం వంటి అంశాలపై ఏసీబీ అధికారులు ఈ దాడులను కొనసాగిస్తున్నారు. గతంలోనూ మే 28న ఇదే రీతిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీఏ కార్యాలయాలపై ఏసీబీ దాడులు కొనసాగించింది. లైసెన్స్ కావాలని ఒక వినియోగదారుడు రూపంలో వెళ్ళిన ఏసిబి అధికారులు బ్రోకర్ల చేతివాటం, వారి వ్యవహారం మొత్తాన్ని సీక్రెట్ కెమెరాలో రికార్డు చేశారు. బ్రోకర్ల సిఫార్సు ఉంటేనే కొన్నిసార్లు ఆర్టీఏ అధికారులు అప్లికేషన్లను యాక్సెప్ట్ చేస్తూ.. ఒకవేళ ఏజెంట్లు సిఫార్సు లేకుంటే అప్లికేషన్లు రిజెక్ట్ చేస్తున్నట్టు గుర్తించారు. లర్నింగ్ లైసెన్స్ తో పాటు వాహనానికి సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్, వాహన ఓనర్షిప్ ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ వంటి అంశాల పై ఏసీబీ ఆర్టీఏ కార్యాలయాల పని తీరు, అక్కడ జరుగుతున్న అవినీతిపై ఏసీబీ ఫోకస్ చేస్తుంది. హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉన్న ఆర్టీఏ కార్యాలయంలో సైతం చేసేది ఇదే రీతిలో తనిఖీలు నిర్వహిస్తుంది. సికింద్రాబాద్.. తిరుమలగిరిలోని ఆర్టీఏ కార్యాలయంలో ఏసిబి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయంలో గత కొంతకాలంగా ఏజెంట్ల ఆగడాలు శృతిమించిపోతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు సుమోటోగా తీసుకొని సోదాలను నిర్వహిస్తున్నారు. ఆఫీస్లోని 18 మంది ఏజెంట్లు అక్రమంగా వాహనాల లైసెన్సుల జారీ విషయంలో కమిషన్లు తీసుకుంటూ అక్రమ దందాలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

# రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం

**● డేంజర్లో జూరాల ప్రాజెక్ట్! ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టులోని తొమ్మిదో నెంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి.. కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే ఇవాళ జూరాల ప్రాజెక్టు డేంజర్లో పడిందన్నారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని హితవు పలికారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని.. పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని గుర్తు చేశారు. వట్టెం పంప్హౌస్ మునిగిపోయిందని.. సుంకిశాల రిటైనింగ్ వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. తాజాగా జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్ల బలహీనంగా ఉండడం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఫ్లో ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని, జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని 'ఎక్స్' పోస్ట్ ద్వారా సూచించారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల

# అమలుకు బాధ్యులు ఎవరు ?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర హై కోర్ట్ తీర్పును అనుసరించి రాబోయే నెలరోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ,బీసీల రేజర్వేషన్లను తేల్చాలన్న విషయంపై తెలంగాణ సచివాలయం వద్ద బీసీ రాజ్యాధికార సమితి మీడియా సమావేశం నిర్వహించింది..వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్న విధంగా 50 శాతం రిజర్వేషన్ల పరిమితి నింబంధనను అధిగమించి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అందించాల్సిన గురుతర బాధ్యత ఉన్నా తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని గడచిన 18 నెలలుగా తాత్సారం చేసిందని దాసు సురేశ్ ఆరోపించారు..అందుచేతనే బీసీలకు రిజర్వేషన్లు అందించే విషయంలో అగమ్య గోచరమైన పరిస్థితి నేడు తలెత్తిందన్నారు.లేనిపక్షంలో ప్రజా క్షేత్రంలో బీసీల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారి పద్మావతి, ఉపాధ్యక్షురాలు తాళ్లపాక భాగ్యలక్ష్మి, మేడ్చల్ జిల్లా కన్వీనర్ వాల్మీకి శోభా ,ఇంచార్జ్ మల్లికార్జున్ ముదిరాజ్ , గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ప్యారసాని దుర్గేష్, ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# బోనం సమర్పించిన కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. "రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి" అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేసిన ఆమె, ప్రస్తుతం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి దివాళా స్థితికి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి 18 నెలల పాలనలో రూ.2 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చి కమీషన్ల పర్వం జరిపారని ఆమె ఆరోపించారు. అయితే, ఆ అప్పులు ఎక్కడ ఖర్చు చేశారన్నది స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని, వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పథకాలు ప్రవేశపెట్టకుండానే, పింఛన్లు పెంచకుండానే, మహిళలకు వృద్ధి భత్యం ఇవ్వకుండానే ఎందుకు అప్పులు తీసుకున్నారని ప్రశ్నించారు.ఆర్ఈసీ సంస్థకు తిరిగి చెల్లించాల్సిన రూ.1,320 కోట్లు ఈనెల 28 లోపు చెల్లించకపోతే రాష్ట్రాన్ని 'డిఫాల్ట్ స్టేట్'గా ప్రకటించే పరిస్థితి నెలకొన్నదని ఆమె హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో ఆర్థిక క్రమశిక్షణ ఉండేదని, అప్పులను సమయానికి రీ పేమెంట్ చేసే విధానమే ఉండేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలన వచ్చాక మొబిలైజేషన్ అడ్వాన్స్ లు మళ్లీ ప్రారంభమయ్యాయని విమర్శించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పేరుతో మేఘా సంస్థకు రూ.600 కోట్లు, మరో రూ.600 కోట్లు రాఘవ కన్స్ట్రక్షన్స్ సంస్థకు అడ్వాన్సా ఇవ్వడంలో ఆంతర్యమేమిటో ప్రజలకు వెల్లడించాలని ఆమె డిమాండ్ చేశారు.కుమ్మరులతో కలిసి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాసాల రోహిత్ పటేల్ నివాసం నుంచి ప్రారంభమైన నజర్ బోనం ఊరేగింపులో, శ్రీకాంత్ చారి నివాసంలో జరిగిన బంగారు బోనం ఉత్సవాల్లో ఆమె భాగస్వామ్యం అయ్యారు. రాష్ట్రంలో శాంతి, శ్రేయస్సు కలగాలని అమ్మవారిని ప్రార్థించిన కవిత, ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు.

# కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు జగ్గారెడ్డి. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

## కన్నప్ప కల్పితం కాదు..

# అది మన చరిత్ర..



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప జూన్ 27న విడుదల కాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్లు ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో గురువారం నాడు విష్ణు మంచు, కన్నప్ప టీం మీడియాతో ముచ్చటించింది. ఈ కార్యక్రమంలో విష్ణు మంచు మాట్లాడుతూ .. కన్నప్పకు ఇప్పటి వరకు లక్షకు పైగా టికెట్లు తెగాయి. ఇంతటి రెస్పాన్స్ చూసి నాకు ఆనందమేస్తోంది. ఇదంతా శివ లీల అనిపిస్తుంది. కన్నప్ప మీద ఇంత పాజిటివిటీ వస్తుందని ప్రారంభంలో ఎవ్వరూ నమ్మలేదు. అది వారి తప్పు కాదు. ఇప్పుడు కన్నప్ప మీద ఫుల్ పాజిటివిటీ వచ్చింది. కన్నప్ప చిత్రాన్ని ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా చూడాలని కోరుకుంటున్నాను. అందుకే నేను టికెట్ రేట్లు పెంచడం లేదు. ఈ మూవీని పిల్లలే ఎక్కువగా చూడాలని అనుకుంటున్నాను. అందుకే కుటుంబాలకు భారం కావొద్దని టికెట్ రేట్లు ఎక్కువగా పెంచడం లేదు. ఏపీలో కొన్ని చోట్ల మాత్రమే పెంచాం. ప్రభాస్కి ఇప్పటికే నేను ఎంతో రుణపడి ఉన్నాను. ఆ దేవుడి దయవల్ల నేను కన్నప్ప విషయంలో ఎప్పుడూ ఆర్థిక కష్టాల్ని ఎదుర్కోలేదు. నా తండ్రి మోహన్ బాబు గారు, విజయ్, వినయ్ గారు నా వెన్నంటే ఉండి అంతా చూసుకున్నారు. కన్నప్ప కోసం మా టీం పడినంత కష్టాన్ని నేను అయితే పడలేదు. నా నలుగురు పిల్లలు ఈ చిత్రంలో నటించారు. ఓ తండ్రిగా నా పిల్లల్ని తెరపై చూడటం ఆనందంగా ఉంటుంది. నా పిల్లలు ఆర్టిస్టులు అవ్వాలని నేను కూడా కోరుకుంటున్నాను. కానీ వాళ్లు ఏం అవుతారో చూద్దాం. అసలు కన్నప్ప ఈ రేంజ్ పాజిటివిటీతో వస్తుందని ఒకప్పుడు ఎవ్వరూ ఊహించలేదు. కర్ణాటకలో తెల్లవారు ఝామున రెండు గంటలకు ప్లాన్ చేశారు. కేరళలో పెద్ద ఎత్తున సినిమాను విడుదల చేస్తున్నారు. నా చిత్రం పది వారాల వరకు ఓటీటీలో రాదు. నా మీద రిలీజ్ గురించి ఒత్తిడి లేదు.

నేను అందరినీ గౌరవిస్తాను. ఏ కమ్యూనిటీని కించపర్చాలని కూడా అనుకోను. ఈ చిత్రంలో ఎవ్వరినీ ఎక్కడా కూడా అగౌరవపర్చలేదు. దేవుడు, భక్తుడికి మధ్యలో ఎవ్వరూ ఉండాల్సిన పని లేదు, మూఢ నమ్మకాలు అవసరం లేదు అని చెప్పడమే ఈ చిత్రం ఉద్దేశం. దేవుడి మీద మనసారా భక్తి ఉంటే చాలు అని చెప్పాలని అనుకున్నాం. కన్నప్ప స్క్రిప్ట్ మీదున్న నమ్మకంతోనే ఇంత బడ్జెట్ పెట్టి, రిస్క్ చేసేందుందుకు ముందుకు వచ్చాం. ఈ చిత్రంలో మోహన్లాల్ గారి పాత్ర చాలా సర్ ప్రైజింగ్గా, షాకింగ్గా అనిపిస్తుంది. ఆ శివుడి ఆశీస్సులతో ఈ శుక్రవారం నాది అవుతుంది. కన్నప్ప కథ కల్పితం కాదు. కన్నప్ప ఉన్నారు.. ఇప్పటికీ ఆయన్ను ఆరాధిస్తుంటారు. మళ్లీ చెబుతున్నాను కన్నప్ప కల్పితం కాదు.. చరిత్ర.. మన చరిత్ర. మన మధ్యలో జీవించినవాడు అని అన్నారు.

# ఆగస్ట్ 14న వార్ 2



భారతదేశపు ప్రముఖ సినిమా నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిలింస్ . దేశంలో అతిపెద్ద సినిమాటిక్ ఫ్రాంచైజీలకు కేరాఫ్గా నిలుస్తోన్న ఈ సంస్థ, మోస్ట్ అవెయిటింగ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ ఆఫ్ ది ఇయర్ వార్ 2ను ఆగస్టు 14, 2025న థియేటర్లలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా ఉత్తర అమెరికా, మిడిల్ ఈస్ట్, యుకె, యూరప్, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, సౌతీఈస్ట్ ఆసియా సహా భారతదేశంలో థియేటర్లలో విడుదల కానుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులకు నెక్ట్స లెవల్లో ఓ అద్భుతమైన ఎక్స్పీరియెన్స్ను ఈ చిత్రం అందించనుంది.

స్పై యూనివర్స్లో వార్ 2 చిత్రం లేటెస్టా రూపొందిన భారతదేశపు అతిపెద్ద, అత్యంత విజయవంతమైన ఫిలిం ఫ్రాంచైజీలలో ఒకటి. పఠాన్, టైగర్ 3, మొదటి భాగం వంటి బ్లాక్బస్టర్ల తర్వాత రాబోతున్న కొత్త మూవీ ఇది. 2023లో విడుదలైన పఠాన్ భారతీయ బాక్సాఫీసులో అత్యధిక కలెక్షన్లలో ఒకటిగా నిలిచిన సంగతి తెలిసిందే. ఇది ఈ స్పై యూనివర్స్కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ ఏంటో తెలియజేస్తోంది.

2 కి సంబంధించి సంస్థ వార్ 2 రిలీజ్కు ఇంకా 50 రోజులు మాత్రమే ఉందని తెలియజేసే సరికొత్త పోస్టర్ను విడుదల చేసింది. ఈ సందర్భంగా హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్, కియారా అద్వానీ ల పోస్టర్లను నిర్మాణ సంస్థ విడుదల చేసింది.

యశ్ రాజ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిబ్యూషన్ వైస్ ప్రెసిడెంట్ నెల్సన్ డిసౌజా ఈ సందర్భంగా మాట్లాడుతూ యశ్ రాజ్ ఫిలింస్గా భారతీయ సినిమాను ప్రపంచ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. వార్ 2 అనేది స్పై యూనివర్స్లో ఒక ముఖ్యమైన భాగం. ఇండియన్ సినిమాలో ఇద్దరు బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్ మధ్య జరిగే ఈ అద్భుతమైన తలపోరును ఫార్మాట్లో ప్రదర్శించడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులకు, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన అనుభూతిని అందించగలగుతాం అన్నారు.

ఇంటర్నేషనల్ డెవలప్మెంట్, డిస్ట్రిబ్యూషన్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టఫర్ టిల్మాన్ మాట్లాడుతూ, వార్ 2 అనే ఈ భారీ ఇండియన్ యాక్షన్ చిత్రాన్ని గ్లోబల్ థియేటర్లకు తీసుకురావడం మాకు ఆనందంగా ఉంది. ఈ ఏడాదిలో అతి పెద్ద ఇండియన్ బిగ్గెస్ట్ ఫిల్మ్ కోసం యశ్ రాజ్ ఫిల్మ్స్, ఆదిత్య చోప్రాతో చేతులు కలపటం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు అయ్యన్ ముఖర్జీ రూపొందిస్తున్న ఈ సినిమా యాక్షన్ సినిమాకే ఓ పాఠంలా ఉంటుంది. హృతిక్, ఎన్టీఆర్ మధ్య యాక్షన్ సన్నివేశాలు, వారి అద్భుతమైన పెర్ఫామెన్స్ గూజ్ బంప్స్ తెప్పిస్తాయి. ఇలాంటి తిరుగులేని, మరచిపోలేని సినిమాటిక్ ఎక్స్పీరియెన్స్ను ఐ మ్యాక్స్లో మాత్రమే పొందగలరు. , అని అన్నారు.

అద్భుతమైన విజువల్స్, వావ్ అనిపించే యాక్షన్ సీక్వెన్స్తో కూడిన వార్2 ను దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. అతి పెద్దగా ఉండే ఐ మ్యాక్స్ స్క్రీన్ ఎక్స్పీరియెన్స్, ఆకట్టుకునే సౌండింగ్తో సినిమాను రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఇప్పటికే 2 టీజర్ ప్రదర్శన మొదలైంది. పూర్తి చిత్రం ఆగస్టు 14, 2025న లో మాత్రమే విడుదల అవుతుంది.

## విజయ్ ఆంటోని మేకింగ్ అంటే నాకు చాలా ఇష్టం.. : సురేష్ బాబు



విజయ్ ఆంటోని నటిస్తూ, నిర్మించిన మార్గన్ చిత్రానికి లియో జాన్ పాల్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్ పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. ఈ సినిమాను జూన్ 27న సురేష్ బాబు తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఈ సందర్భంగా మార్గన్ ప్రీ రిలీజ్ లైవ్ ఇంటరాగేషన్ అనే ఓ ఈవెంట్ను చిత్రయూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో..సురేష్ బాబు మాట్లాడుతూ .. విజయ్ ఆంటోని గారిని నేను ఎప్పటి నుంచో ఫాలో అవుతున్నాను. మ్యూజిక్ డైరెక్టర్ నుంచి హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా ఆయన ప్రయాణాన్ని చూస్తూ ఉన్నాను. ఆయనకు సినిమా పట్ల చాలా ప్యాషన్ ఉంది. నేను అలాంటి వారు తీసే చిత్రాల్ని చూసేందుకు ఇష్టపడుతుంటాను.

# రజనీకాంత్ 'కూలీ' నుండి చికిటు సాంగ్



సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ ()తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేర తో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నారు.

తాజాగా డి. సురేష్ బాబు, సునీల్ నారంగ్, దిల్ రాజు యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇది ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న మ్యాసీవ్ హైప్ను సూచిస్తోంది. చిత్రాలన్నీ గతంలో బ్లాక్ బస్టర్ విజయాలు సాధించిన నేపథ్యంలో హక్కుల కోసం గట్టి పోటీ ఏర్పడింది.

రజనీకాంత్, నాగార్జునలతో పాటు సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్ గ్రాండ్ గా విడుదల చేయనుంది.

ఇప్పటికే విడుదలైన ఫస్ట్లుక్ పోస్టర్లు, టీజర్లు సినిమాపై భారీ క్రేజ్ను నెలకొల్పాయి. తాజాగా విడుదలైన మాస్ సాంగ్ చికిటు అదరగొట్టింది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటలో ఆయన స్వరాలతో పాటు అరివు కూడా పాటను హై ఎనర్జీగా పాడారు. పాటలో టి. రాజేందర్ సౌండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సూపర్స్టార్ రజనీకాంత్ డాన్స్, విజువల్స్ ఫ్యాన్స్కు ఫుల్ ఫీస్ట్గా ఉన్నాయి. ఈ పాటకు శ్రీనివాస మౌళి సాహిత్యం అందించారు.

కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. అనిరుధ్ సంగీతం, గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ ఫిలోమిన్ రాజ్. ఈ చిత్రం 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్కి సిద్ధమవుతోంది. తెలుగు డిస్ట్రిబ్యూషన్ ఫిక్స్ కావడంతో త్వరలోనే సినిమా ప్రమోషన్స్ దూకుడు పెంచబోతున్నారు.

# నేను రెడీ బ్రిలియంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్



నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో హవీష్, సినిమా చూపిస్త మావ, నేను లోకల్, ధమాకా, మజాక వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు నక్కిన త్రినాథరావు కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ నేను రెడీ. ఈ చిత్రాన్ని హార్నిక్స్ ఇండియా ఎల్ ఎల్ పి బ్యానర్ పై నిఖిల కోనేరు నిర్మిస్తున్నారు. కావ్య థాపర్ హీరోయిన్ గా నటిస్తోంది. డిఫరెంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న నేను రెడీ మూవీ టైటిల్, గ్లింప్స్ ను హైదరాబాద్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో

ప్రొడ్యూసర్ నిఖిల కోనేరు మాట్లాడుతూ – నేను రెడీ చిత్రంతో నిర్మాతగా అరంగేట్రం చేస్తుండటం సంతోషంగా ఉంది. మా నాన్నగారు జీనియస్, రాక్షసుడు వంటి సూపర్ హిట్స్ మూవీస్ చేశారు. విద్యారంగంలో ఎంతో సేవ చేస్తున్నారు. ఆయన లెగసీని ముందుకు తీసుకువెళ్లాలి అనేది నా డ్రీమ్. ఇప్పటికే నేను విద్యారంగంలో నాన్న లెగసీని కంటిన్యూ చేస్తున్నాను. ఇప్పుడు చిత్ర పరిశ్రమలో ఆ ప్రయత్నం ప్రారంభించాను. నా మొదటి చిత్రాన్ని త్రినాథరావు గారి లాంటి పెద్ద దర్శకుడితో ప్రొడ్యూస్ చేయడం హ్యాపీగా ఉంది. ఆయన మా ఫ్యామిలీ ఫ్రెండ్. ఎప్పుడు ఇంటికి వచ్చినా నవ్విస్తారు. ఆయన ఎక్స్పీరియన్స్ నుంచి ఎంతో నేర్చుకున్నాం. మిక్కీ, ప్రవీణ్, నిజార్ వంటి టాలెంటెడ్ టెక్నీషియన్స్ మా మూవీకి వర్క్ చేశారు. మా హీరోయిన్ కావ్య థాపర్ బాగా కోపరేట్ చేస్తూ నటించింది. నేను రెడీ సినిమాతో సూపర్ హిట్ మూవీ ఇవ్వాలని అనుకుంటున్నా. మీ అందరి సపోర్ట్ కావాలి. అన్నారు.

హీరోయిన్ కావ్య థాపర్ మాట్లాడుతూ – నేను రెడీ మూవీ పక్కా ఎంటర్ టైనర్. హవీష్ లాంటి మంచి హీరోతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. మా డైరెక్టర్ త్రినాథరావు గారు ఈ మూవీని కంప్లీట్ ఫన్ తో రూపొందించారు. ఈ రోజు మేము చూపించింది చిన్న గ్లింప్స్ మాత్రమే. మూవీలో మీకు కావాల్సినంత వినోదం ఉంది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునే చిత్రమిది. నేను రెడీ నుంచి రిలీజ్ చేసే ప్రతి కంటెంట్ మిమ్మల్ని ఎంటర్ టైన్ చేస్తుంది. అన్నారు.

హీరో హవీష్ మాట్లాడుతూ – ఈ బర్త్ డే నాకు ఎంతో స్పెషల్. చాలా మంది నుంచి విశెస్ అందుకున్నా. నాకు యాక్టింగ్ అంటే ఇష్టం. నువ్విలా, జీనియస్, సెవెన్ వంటి మూవీస్ తో నన్ను ప్రేక్షకులు బాగా ఆదరించారు. వారి సపోర్ట్ ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది. గ్యాప్ తీసుకోకుండా మూవీస్ చేయమని నా వెల్ విషర్స్ చెబుతుంటారు. నేను రెడీ మూవీతో ఆ అవకాశం రావడం సంతోషంగా ఉంది. నేను రెడీ బ్రిలియంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ, త్రినాథరావు గారి అన్ని మూవీస్ లో కల్లా ఈ సినిమాకే బెస్ట్ స్క్రిప్ట్ కుదిరిందని చెప్పగలను. ఈ చిత్రంలో ప్రతి యాక్టర్ బాగా పర్ ఫార్మ్ చేశారు. మిక్కీ గారి మ్యూజిక్, నిజార్ గారి విజువల్స్ బ్యూటిఫుల్ గా ఉంటాయి. ప్రవీణ్ పూడి గారు కూడా నేను అడగగానే వచ్చి వర్క్ చేశారు.

డైరెక్టర్ నక్కిన త్రినాథరావు మాట్లాడుతూ – నేను రెడీ మూవీ గురించి చెప్పాలంటే...హవీష్ గారి ఫాదర్ నాకు బాగా పరిచయం. నేను వాళ్ల ఫ్యామిలీ మెంబర్ లాంటి వాడిని. హవీష్ తో సినిమా చేయాలని అనుకుంటూ ఉన్నా. ఆయనకు కుదిరే మంచి కథ దొరికితే చేద్దామని అనుకున్నా. మజాకా కంప్లీట్ అయ్యాక రైటర్ విక్రాంత్ శ్రీనివాస్ ఈ కథ చెప్పారు. నాకు బాగా నచ్చింది. హవీష్ కు ఈ కథ బాగుంటుంది అనిపించి కథ చెప్పించాను.

# నా రీఎంట్రీకి తమ్ముడు సరైన మూవీ



సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో టాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు నటి లయ. తమ్ముడు సినిమా జూలై 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తో పాటు ఝాన్సీ కిరణ్మయి క్యారెక్టర్ లో నటించిన తన ఎక్స్పీరియన్స్ తెలిపారు నటి లయ.

– నేను 2023 ఫిబ్రవరిలో ఇండియాకు వచ్చాను. ఇక్కడ కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ కు ఇంటర్వ్యూస్ ఇచ్చాను. ఆ ఇంటర్వ్యూస్ చూసి జూన్ లో తమ్ముడు మూవీ టీమ్ నుంచి కాల్ వచ్చింది. నేను తీసుకున్న కొన్ని ఫొటోస్ పంపిస్తే, వాటిలో ఈ క్యారెక్టర్ కు సెట్ అయ్యేలా కనిపించలేదు. దాంతో మళ్లీ ఫొటోషూట్ చేసి పంపమన్నారు. ఆ ఫొటోస్ చూసి నన్ను సెలెక్ట్ చేసుకున్నారు. అప్పటికి లైన్ గా తమ్ముడు కథ తెలుసు. నా రీ ఎంట్రీకి ఇది సరైన సినిమా అనిపించింది. క్యారెక్టర్ కోసం కొంచెం లావు కావాలని చెప్పారు. స్వీట్స్ తిని బరువు పెరిగాను. ఈ మూవీ కోసం కొన్ని నెలల పాటు ఇక్కడే ఉన్నాను.

– తమ్ముడు మూవీలో ఝాన్సీ కిరణ్మయి అనే క్యారెక్టర్ లో నటించాను. తనొక ఆఫీసర్. స్ట్రిక్ట్ గా ఉంటుంది. కుటుంబాన్ని చూసుకుంటూనే, ఆఫీసర్ గా నా బాధ్యతలు నిర్వర్తిస్తుంటాను. హీరో నితిన్ కు సోదరి పాత్ర నాది. ఈ చిత్రం కోసం అడవిలో షూటింగ్ చేశాం. రోజూ యూనిట్ లో ఎవరో ఒకరికి గాయాలు అయ్యేవి. షూటింగ్ పిక్నిక్ లా చేశామని చెబుతుంటారు. కానీ మేము పిక్నిక్ లా చేయలేదు. కష్టపడాల్సి వచ్చింది. మూవీ బాగా వస్తుందనే సంతోషంలో అంతా యూనిటీగా పనిచేశాం. ఈ సినిమా షూటింగ్ కాదని ఎవరూ ఎక్కడికీ వెళ్లలేదు. చాలా డెడికేటెడ్ గా వర్క్ చేశాం.

## సంగీత్ శోభన్ సరసన హీరోయిన్గా నయన్ సారిక



2024లో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకోవటమే కాదు.. బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అయిన చిత్రం కమిటీ కుర్రోళ్లు. యూత్తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అందించిన గద్దర్ అవార్డ్స్లో జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుతో పాటు చిత్ర దర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా కూడా అవార్డ్ వచ్చిన విషయం తెలిసిందే. తొలి ప్రయత్నంలోనే అందరినీ మెప్పించిన ఈ సక్సెస్ఫుల్ బ్యానర్లో ఇప్పుడు రెండో సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్పై రూపొందనున్న రెండో సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ప్రతిభావంతుడైన యువ కథానాయకుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు.

ఈ చిత్రంలో సంగీత్ శోభన్ సరసన హీరోయిన్గా నయన్ సారిక నటిస్తుంది. ఆయ్, క వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన ఈమె పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ నిర్మించిన జీ5 వారి హలో వరల్డ్, సోనీ లివ్ వారి బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్లో ద్వారా తెలుగు కి పరిచయం అయ్యారు. ఇంకా ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శీను, సుఖ్వీందర్ సింగ్, అరుణ భిక్షు తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీకి మానస శర్మ రచయితగా.. సోనీ లివ్ రూపొందించిన బెంచ్ లైఫ్కి దర్శకురాలిగా పని చేశారు. తాజాగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ రూపొందించనున్న ఈ సినిమాతో మానస శర్మ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్గా ఆంగేట్రం చేస్తున్నారు. ఇక సంగీత్ శోభన్ విషయానికి వస్తే ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీలో ప్రధాన పాత్రలో నటించారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044